AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 216 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 16-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

తెలంగాణలో ఆరోగ్య సేవలు బంద్



'నా బ్రెయిన్ విలువ రూ.200 కోట్లు'

## 2030 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్



- ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2030 నాటికి భారత్ ను ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతారని మంత్రి సత్యకుమార్ తెలిపారు.
- డబుల్ ఇంజిన్ సర్కార్ తో ఏపీని అభివృద్ధి చేస్తూ.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. మిగతా 2లో

## సమస్యలు, సవాళ్లు దాటి.. సంక్షేమం,

# అభివృద్ధి ఇస్తున్నాం

జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమావేశం

రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించవద్దని కఠిన హెచ్చరిక

వివేకా హత్య, సింగయ్య మృతి కేసులను అధ్యయనం చేయాలని సూచన

'రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్' విధానాన్ని పాటించాలని పోలీసులకు పిలుపు

జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులని, మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి ప్రభుత్వం బదిలీలు చేసింది.

12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగించింది.

26 జిల్లాల ఎస్పీలు చంద్రబాబుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.

ప్రభుత్వ విధానాలు, ఆలోచనలు, లా అండ్ ఆర్డర్ సహా పలు అంశాలపై ఎస్పీలకు సీఎం దిశా నిర్దేశం చేశారు.

అనంతరం మంత్రులు, సెక్రటరీలతో సీఎం సమావేశం అయ్యారు.

15, 16 తేదీల్లో జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్ అజెండా, నిర్వహణపై ముఖ్యమంత్రి చర్చించారు

అధికారుల బదిలీలతో పాలనలో వేగం పెంచే ప్రయత్నాల్లో ముఖ్యమంత్రి ఉన్నారు.

### శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇవ్వండి

### శాంతిభద్రతల పరిరక్షణకే అత్యంత ప్రాధాన్యత

### దర్యాప్తులో టెక్నాలజీ వాడకం పెంచాలి

అమరావతి: జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులని, మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి ప్రభుత్వం బదిలీలు చేసింది. 12 జిల్లాల్లో ప్రస్తుతం మిగతా 2లో



## 'జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం 'కూటమి'కి ఉందా?'



- ఏపీలో ఎమ్మెల్యేల దౌర్జన్యాలు పరాకాష్టకు చేరాయని వైఎస్సార్‌సీపీ నేత టీజేఆర్ సుధాకర్‌బాబు మండిపడ్డారు.
- వైఎస్సార్‌సీపీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- కూటమి పాలనలో దళితులపై దారుణంగా దాడులు జరుగుతున్నాయి. మిగతా 2లో

## నా టైం వేస్ట్ చేస్తున్నట్లే!.. నాటోపై ట్రంప్ వ్యాఖ్యలు

రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై భారీ సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా నాటోను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.



రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై భారీ సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా నాటోను ఉద్దేశిస్తూ మిగతా 2లో

## మా దేశం మాక్కావాలి:లండన్ వీధులు రక్తసిక్తం

లండన్ లో ఆందోళనకారులు రోడ్డెక్కారు. యాంటీ-ఇమ్మిగ్రేషన్ పై గళమెత్తారు.



లండన్ లో ఆందోళనకారులు రోడ్డెక్కారు. యాంటీ- ఇమ్మిగ్రేషన్ పై గళమెత్తారు. నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ప్లకార్డులను ప్రదర్శించారు. వెస్ట్‌మినిస్టర్ బ్రిడ్జి హౌస్ ఆఫ్ పార్లమెంట్ వద్ద మిగతా 2లో

## గాజా సిటీపై దాడులు ఉధృతం

32 మంది మృత్యువాత

గాజా నగరం వీడి వెళ్లిపోవాలంటూ పౌరులకు ఓ వైపు హెచ్చరికలు జారీ చేస్తూనే ఇజ్రాయెల్ ఆర్మీ వైమానిక దాడులను తీవ్రతరం చేసింది.



గాజా సిటీ: గాజా నగరం వీడి వెళ్లిపోవాలంటూ పౌరులకు ఓ వైపు హెచ్చరికలు జారీ చేస్తూనే ఇజ్రాయెల్ ఆర్మీ వైమానిక దాడులను తీవ్రతరం చేసింది. మిగతా 2లో

ఏపీ

## ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ ఏం చేస్తోంది



- కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయం కోసం పోలీసులపై ఒత్తిడి తెస్తోందని గతంలో బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ఒకే రకంగా ప్రవర్తిస్తున్నాయని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు.
- హిందువులన్నా, హిందూ పండగలన్నా చులకన భావంతో చూస్తున్నారని మండిపడ్డారు.
- ఇటీవల నవీపేటలో ఓ యువకుడు గణపతిపై కాషాయ జెండా ఎగురవేస్తే ఫోటోలో అది మసీదుపై పెట్టినట్లు వచ్చిందని దాంతో ఆ యువకుడిని ఆగమేఘాల మీద అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారన్నారు. మిగతా 2లో

## కృష్ణా జలాల్లో న్యాయమైన

# వాటా సాధించాల్సిందే

ఏపీ అక్రమ తరలింపును ఆధారాలతో సహా కృష్ణా ట్రైబ్యునల్ ముందుంచాలి: రేవంత్ రెడ్డి

రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని వ్యాఖ్య

23, 24, 25 తేదీల్లో ట్రిబ్యునల్ ముందు బలంగా తెలంగాణ వాదన వినిపించాలని న్యాయ నిపుణులకు సీఎం సూచన

అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, ఉమ్మడి ఏపీలో ఇచ్చిన జీవోలను ట్రిబ్యునల్ ముందుంచాలని ఆదేశం

కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించి తీరాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నికర, మిగులు, వరద జలాల్లో చుక్క నీరు కూడా వదులుకునేది లేదని స్పష్టం చేశారు.

దిల్లీలో ఈ నెల 23 నుంచి 25 వరకు కృష్ణా జలవివాదాల ట్రైబ్యునల్‌లో విచారణ ఉన్న నేపథ్యంలో ట్రైబ్యునల్ ముందు వినిపించాల్సిన వాదనలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

"కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటాను సాధించేలా పట్టుబట్టాలి.

రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలి.

కృష్ణా నదిపై ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రైబ్యునల్ ముందుంచాలి.

గతంలో పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది

గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం దారుణంగా విఫలమైంది.

కృష్ణా జలాల్లో వాటా సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారు.

### కృష్ణా జలాల్లో 904 టీఎంసీలే లక్ష్యం: సీఎం రేవంత్

### కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించి తీరాలి

### నీటి వాటాను సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారు

### నీటిపారుదల శాఖపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించి తీరాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నికర, మిగులు, వరద జలాల్లో చుక్క నీరు కూడా వదులుకునేది లేదని స్పష్టం చేశారు.దిల్లీలో ఈ నెల 23 నుంచి 25 వరకు కృష్ణా జలవివాదాల ట్రైబ్యునల్‌లో విచారణ ఉన్న నేపథ్యంలో ట్రైబ్యునల్ ముందు వినిపించాల్సిన వాదనలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు."కృష్ణా జలాల్లో తెలంగాణ మిగతా 2లో



## 'నేను నిఖార్సైన మొగోడిని'



- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరోసారి హాట్ కామెంట్స్ చేశారు.
- రాజయ్య మీడియాతో మాట్లాడుతూ.. కడియం శ్రీహరి రాజీనామా చేయక తప్పదని అన్నారు.
- శ్రీహరి తాటాకు చప్పుళ్లకు ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరని చెప్పారు. మిగతా 2లో

## చంద్రబాబుకు మోసం

# వెన్నతో పెట్టిన విద్య

### వైఎస్ జగన్ చారిత్రాత్మక నిర్ణయం

వైఎస్ జగన్ హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ పనులను ప్రారంభిస్తే.. కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయంపై మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆగ్రహం వ్యక్తం చేసారు.

అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ చంద్రబాబుకి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను మోసం చేస్తూ వాళ్ల ఆశలపై నీళ్లు చల్లుతూనే ఉన్నాడని మండిపడ్డారు.



తాడేపల్లి: వైఎస్ జగన్ హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ పనులను ప్రారంభిస్తే.. మిగతా 2లో

## ఐదు గంటల హడావుడి: ఖర్గే



మణిపూర్‌లో ప్రధాని మోదీ పర్యటనపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కనీసం ఐదు గంటలు కూడా ఆయన మణిపూర్ ప్రజలతో గడపలేకపోయారంటూ మండిపడ్డారు.

న్యూఢిల్లీ: మణిపూర్‌లో ప్రధాని మోదీ పర్యటనపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కనీసం ఐదు గంటలు కూడా ఆయన మణిపూర్ మిగతా 2లో

## అధికారం కోసమే రాజధానిపై

# జగన్ మాట మారుస్తున్నారు

### వైసీపీ నేత సజ్జల వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి నారాయణ

అధికారం కోసమే రాజధానిపై జగన్ మళ్లీ మాట మారుస్తున్నారని విమర్శలు

అసెంబ్లీలో అమరావతికి ఓటేసి, తర్వాత మూడు రాజధానులన్నారని ఆగ్రహం

ఇలాగే చేస్తే వైసీపీకి భవిష్యత్తులో 11 సీట్లు కూడా కష్టమేనని హెచ్చరిక



ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశం మరోసారి రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. కేవలం అధికారాన్ని తిరిగి దక్కించుకోవడం కోసమే వైసీపీ అధినేత జగన్ రాజధానిపై తన వైఖరిని మార్చుకుంటున్నారని మిగతా 2లో

## నా టైం వేస్ట్ చేస్తున్నట్లే!.. నాటోపై ట్రంప్ వ్యాఖ్యలు

కీలక వ్యాఖ్యలు చేశారు.నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయడంతోపాటు, చైనాపై సుంకాలు విధించినప్పుడే ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగుస్తుందన్నారు. లేదంటే తన సమయంతోపాటు అమెరికా డబ్బునూ వృథా చేస్తున్నట్లేనని అన్నారు. మరోవైపు మాస్కో నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు చైనాపై 50 నుంచి 100శాతం సుంకాలు విధించాలన్నారు.నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం షాక్‌కు గురిచేస్తోందని సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ఈ చర్యలే రష్యాతో చర్చలు, బేరసారాల శక్తిని చాలా బలహీన పరుస్తున్నాయని చెప్పారు. ఇందుకు నాటో దేశాలపై విమర్శలు చేసిన ట్రంప్.. యుద్ధంలో విజయం సాధించాలనే పూర్తి నిబద్ధత వారిలో కనిపించడం లేదన్నారు.చమురుపై నాటో నిషేధంతోపాటు చైనాపై 50 నుంచి 100శాతం సుంకాలు విధించడం వంటి చర్యలు ఈ యుద్ధం ముగింపునకు దోహదపడతాయన్నారు. రష్యాపై బీజింగ్ పట్టు సాధించిందని.. సంకాలు విధించడం ద్వారా దీన్ని బలహీనపరచవచ్చని అన్నారు. ఈ యుద్ధానికి మునుపటి అధ్యక్షుడు బైడెన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలే కారణమని మరోసారి ఆరోపించారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాలపై టారిఫ్‌లు విధించాలని ఈయూ, జీ7 దేశాలకు విజ్ఞప్తి చేసిన మరుసటి రోజే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## మా దేశం మాక్కావాలి:లండన్ వీధులు రక్తసిక్తం

జరిగిన యునైట్ ది కింగ్‌డమ్ ర్యాలీలో పాల్గొన్నారు.యూనియన్ జాక్, సెయింట్ జార్జ్ ఇంగ్లాండ్ జెండాలను ప్రదర్శించారు. అతివాద కార్యకర్త టామీ రాబిన్సన్ ఈ నిరసనలకు నాయకత్వాన్ని వహించారు. వలస వాదానికి వ్యతిరేకంగా ఉద్యమించారు.లక్షమందికి పైగా స్థానికులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పలుచోట్ల దాడులు సైతం చోటు చేసుకున్నాయి. ఆందోళనకారులు పోలీసులతో ఘర్షణ పడ్డారు. పోలీసులపై పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. వారిపై బాటిళ్లను విసిరికొట్టారు. చేతికి అందిన వస్తువులతో దాడికి దిగారు. ఈ ఘటనల్లో పలువురు పోలీసులు గాయపడ్డారు. ఆందోళనకారులకు గాయాలయ్యాయి. వారిని వేర్వేరు ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనల్లో 25 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.ఫెస్టివల్ ఆఫ్ ది ఫ్రీడమ్ పేరుతో టామీ రాబిన్సన్ ఈ నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చారు. బ్రిటన్ వ్యాప్తంగా దీనికి మంచి మద్దతు లభించింది.

## గాజా సిటీపై దాడులు ఉధృతం

తాజా దాడుల్లో కనీసం 32 మంది చనిపోయారని షిఫా ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. మృతుల్లో 12 మంది చిన్నారులు కూడా ఉన్నారని వెల్లడించాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు దాడులు కొనసాగాయి. షేక్ రద్వాన్ ప్రాంతంలోని ఓ నివాసంపై జరిగిన దాడిలో తల్లి, ఆమె ముగ్గురు పిల్లలు సహా కుటుంబంలోని 10 మంది మృత్యువాతపడ్డారు. ఇజ్రాయెల్ ఆర్మీ శనివారం సోషల్ మీడియా వేదికలపై మరోసారి పాలస్తీనియన్లకు హెచ్చరికలు జారీ చేసింది. హమాస్ శ్రేణులు నిఘాకు వాడుకుంటున్నాయనే సాకుతో గాజా నగరంలోని సుమారు వంద బహుళ అంతస్తులను ఇజ్రాయెల్ ఇటీవలి కాలంలో నేలమట్టం చేయడం తెల్సిందే. తక్షణమే గాజా నగరాన్ని వీడి దక్షిణ ప్రాంతానికి వెళ్లాలని అందులో అల్టిమేటం జారీ చేసింది. అయితే, చాలా మంది ఎక్కడికి వెళ్లే పరిస్థితుల్లో లేరు. అధిక రవాణా ఖర్చులు, నివాస సమస్య తీవ్రంగా ఉంది. దీంతోపాటు ఇప్పటికే పలుమార్లు ఒక చోటు నుంచి మరోచోటుకు మారుతూ వస్తున్న వారు సైతం గాజాలో ఎక్కడికి వెళ్లినా ఇజ్రాయెల్ ఆర్మీ దాడులు తప్పవనే నిస్పృహతో ఉండటం కారణాలుగా ఉన్నాయి. గాజా నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో 10 లక్షల మందిలో ఇప్పటివరకు 2.5 లక్షల మంది దక్షిణాదిన ఏర్పాటు చేసిన మానవతా జోన్‌వైపు వెళ్లినట్లు ఆర్మీ ప్రతినిధి అవిచయ్ అడ్రీ అంటున్నారు. గాజా ప్రజలకు తాత్కాలికంగా నీడ కల్పించేందుకు ఉద్దేశించిన 86 వేల టెంట్లు, ఇతర సరఫరాలను ఇజ్రాయెల్ ఆర్మీ లోపలికి అనుమతించడం లేదని ఐరాస తెలిపింది.

## ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ ఏం చేస్తోంది

కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయం కోసం పోలీసులపై ఒత్తిడి తెస్తోందని గతంలో బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ఒకే రకంగా ప్రవర్తిస్తున్నాయని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు.హిందువులన్నా, హిందూ పండగలన్నా చులకన భావంతో చూస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్ కమిషనరేట్ లో సీపీని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇటీవల నవీపేటలో ఓ యువకుడు గణపతిపై కాషాయ జెండా ఎగురవేస్తే ఫోటోలో అది మసీదుపై పెట్టినట్లు వచ్చిందని దాంతో ఆ యువకుడిని ఆగమేఘాల మీద అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారన్నారు. ఈ ఘటన తర్వాత అక్కడ ముస్లింలు బైక్ ర్యాలీ నిర్వహించి రబసా చేసినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేని మేము డిమాండ్ చేశాక చర్యలు తీసుకున్నారని చెప్పారు.

## 'నేను నిఖార్సైన మొగోడిని'

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరోసారి హాట్ కామెంట్స్ చేశారు.రాజయ్య మీడియాతో మాట్లాడుతూ.. కడియం శ్రీహరి రాజీనామా చేయక తప్పదని అన్నారు. శ్రీహరి తాటాకు చప్పుళ్లకు ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరని చెప్పారు. 'నేను నిఖార్సైన మొగోడిని..పక్కా స్థానికుడిని' అని రాజయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉంటే.. నిన్న కూడా కడియంపై రాజయ్య ఘాటు వ్యాఖ్యలు చేశారు. సిగ్గు, శరం ఉంటే తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన నీవు అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరావని మండిపడ్డారు. ఏ పార్టీలో ఉన్నాడో కూడా చెప్పుకోవడానికి భయపడి ఇప్పటి వరకు స్పీకర్‌కు వివరణ ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

## 2030 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2030 నాటికి భారత్ ను ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించిన సారథ్యం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. డబుల్ ఇంజిన్ సర్కార్ తో ఏపీని అభివృద్ధి చేస్తూ.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకులు పరిపాలిస్తున్నారని, రాష్ట్రంలో బీజేపీని భౌగోళికంగా విస్తరించేలా కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. బీజేపీ అభివృద్ధిని కాంక్షించే పార్టీ అన్నారు. వెంటిలేటర్ పై ఉన్న ఆంధ్రప్రదేశ్ ను మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని మోదీ ఎంతో సహకారం అందించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేస్తోందని, ఇప్పటి వరకూ 10 కేంద్ర సంస్థలు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. మోదీ చొరవతోనే దివాలా తీసిన రాష్ట్రం గాడిన పడిందన్నారు. బీజేపీ జెండా, అజెండా ప్రజల్లో మమేకం కావాలని మంత్రిసత్యకుమార్ పిలుపునిచ్చారు.కాగా.. సారథ్యం సభకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవ్వగా.. బీజేపీ నేత మాధవ్ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అరకు కాఫీ, ఏటికొప్పాక బొమ్మలు, పొందూరు ఖాదీ కళాకృతులు, ఇతర స్టాల్స్ ను నడ్డా సందర్శించారు. సారథ్యం టేబుల్ బుక్ ను జేపీ నడ్డా విడుదల చేయగా, ఆయన్ను మాధవ్ గజమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

### 'జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం 'కూటమి'కి ఉందా?'

తాడేపల్లి: ఏపీలో ఎమ్మెల్యేల దౌర్జన్యాలు పరాకాష్టకు చేరాయని వైఎస్సార్‌సీపీ నేత టీజేఆర్ సుధాకర్‌బాబు మండిపడ్డారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి పాలనలో దళితులపై దారుణంగా దాడులు జరుగుతున్నాయి. కృష్ణా జిల్లాలో ఓ ఆర్ఎంపీపై జనసేన నేతలు దాడి చేశారని సుధాకర్‌బాబు నిప్పులు చెరిగారు."గతంలో వైఎస్ జగన్ పట్ల లోకేష్, పవన్ అసభ్యంగా మాట్లాడారు. వైఎస్ జగన్ పట్ల అసభ్యంగా మాట్లాడిన లోకేష్, పవన్‌పై ఎందుకు చర్యల తీసుకోలేదు. వైఎస్ జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం కూటమి నేతలకు ఉందా" అంటూ సుధాకర్‌బాబు నిలదీశారు."చంద్రబాబు మాటలకు.. చేతలకు పొంతన ఉండదు. ఎస్పీల సమావేశంలో చంద్రబాబు మాటలు ఆశ్చర్యాన్ని కలిగించాయి. టీడీపీ ఎమ్మెల్యేలు చెప్పినట్లు చేయాలని ఎస్పీలకు సూచించారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఘటనలు చూస్తుంటే రాష్ట్రంలో అశాంతి కనిపిస్తుంది. ఆయన అసమర్థ పాలన గురించి జనం మాట్లాడుకోకుండా డైవర్షన్స్ చేస్తుంటారు.

## తెలంగాణలో ఆరోగ్య సేవలు బంద్.

తెలంగాణలో ప్రైవేట్ ఆస్పత్రులు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఎల్లుండి నుంచి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపేయాలని ప్రైవేట్ ఆస్పత్రులు నిర్ణయం తీసుకున్నాయి. ఇందులో భాగంగా బుధవారం నుంచి ఆరోగ్యశ్రీ సేవల్ని నిలిపివేయనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రైవేట్ ఆస్పత్రి సంఘాలు అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది. ఈ సందర్భంగా ప్రభుత్వం తమకు వందల కోట్లలో బకాయిలు చెల్లించాల్సి ఉందని, వాటిని తక్షణమే చెల్లించాలని ప్రైవేట్ ఆస్పత్రి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేని పక్షంగా తమ ఆందోళనల్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించాయి.

## 'నా బ్రెయిన్ విలువ రూ.200 కోట్లు'..

కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాకు నెలకు రూ.200కోట్ల ఆదాయం వస్తుంది. ఎవర్ని మోసం చేసి సంపాదించాల్సి ఖర్మ పట్టలేదంటూ నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా వాతావరణ కాలుష్యం తగ్గింపుతో పాటు ఇతర ఉపయోగాల్ని దృష్టిలో ఉంచుకుని 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ అమ్మకాలు జరపాలంటూ కేంద్రం నిర్ణయించింది. 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ అమ్మకాల అంశంలో తన కుటుంబం ఆర్థికంగా లబ్ది పొందుతోందంటూ వచ్చిన ఆరోపణల్ని గడ్కరీ ఖండించారు.నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. 'ఈ సందర్భంగా నా బ్రెయిల్ విలువ రూ.200కోట్లు.. నేను మోసంతో కాదు, నిజాయితీతో సంపాదిస్తున్నాను. నా కుమారులు వ్యాపారంలో ఉన్నారు. నేను వారికి సలహాలు ఇస్తాను. కానీ మోసం చేయను. ఇటీవల నా కుమారుడు ఇరాన్ నుంచి 800 కంటైనర్ల యాపిల్స్‌ను దిగుమతి చేశాడు.

# కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా సాధించాల్సిందే

నీటి వాటాను సాధించేలా పట్టుబట్టాలి. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలి. కృష్ణా నదిపై ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందుంచాలి. గతంలో పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. కృష్ణా జలాల్లో వాటా సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారు. నీటి వాటాల విషయంలో కేసీఆర్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారు. పాలమూరు, దిండి లాంటి ఎన్నో ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టారు. కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల కృష్ణా జలాలను ఏపీ తరలించుకుపోయింది. ఏపీ అక్రమ నీటి తరలింపును ఆధారాలతో సహా ట్రిబ్యునల్‌కు నివేదించాలి." అని రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్, సీడబ్ల్యూసీ మాజీ ఛైర్మన్ వోహ్రా, ఇరిగేషన్‌శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్ పాల్గొన్నారు.కేసీఆర్ నిర్లక్ష్యం కారణంగానే ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను తరలించుకుపోయిందని, ఏపీ అక్రమ తరలింపును ఆధారాలతో సహా కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ ముందు నివేదించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ నెల 23 నుంచి 25 వరకు ఢిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ విచారణ జరగనున్న నేపథ్యంలో, ట్రిబ్యునల్ ముందు వినిపించాల్సిన వాదనలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాను సాధించేందుకు గట్టిగా పట్టుబట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన బలమైన వాదనలను వినిపించాలని ఆయన అన్నారు. కృష్ణా నదిపై చేపట్టిన ప్రాజెక్టుల వివరాలన్నింటినీ ట్రిబ్యునల్ ముందుంచాలని ఆదేశించారు. గతంలో సరైన శ్రద్ధ కనబరచకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆయన అన్నారు.కృష్ణా జలాల్లో వాటా సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారని, నీటి వాటాల విషయంలో ఆయన తెలంగాణకు ద్రోహం చేశారని విమర్శించారు. పాలమూరు, దిండి వంటి అనేక ప్రాజెక్టులను పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల నీటిని సాధించడమే లక్ష్యంగా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యాయ నిపుణులు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కృష్ణా జలాలపై ఈ నెల 23, 24, 25 తేదీల్లో బ్రిజేష్ ట్రిబ్యునల్ వద్ద వాదనలు వినిపించాల్సి ఉన్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ ఎస్‌కే వోహ్రా, ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్‌బొజ్జా, కార్యదర్శి పీజీ పాటిల్, చీఫ్ ఇంజనీర్లతో శనివారం సమీక్షించి, వారికి దిశానిర్దేశం చేశారు. కృష్ణానదిలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కూడా వదులుకునేది లేదని సీఎం చెప్పారు. న్యాయ నిపుణులకు అవసరమైన ఆధారాలన్నీ ఇవ్వాలని నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని చెప్పారు.

# సమస్యలు, సవాళ్లు దాటి.. సంక్షేమం, అభివృద్ధి ఇస్తున్నాం

ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగించింది. 26 జిల్లాల ఎస్పీలు చంద్రబాబుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రభుత్వ విధానాలు, ఆలోచనలు, లా అండ్ ఆర్డర్ సహా పలు అంశాలపై ఎస్పీలకు సీఎం దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రులు, సెక్రటరీలతో సీఎం సమావేశం అయ్యారు.15, 16 తేదీల్లో జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్ అజెండా, నిర్వహణపై ముఖ్యమంత్రి చర్చించారు. అధికారుల బదిలీలతో పాలనలో వేగం పెంచే ప్రయత్నాల్లో ముఖ్యమంత్రి ఉన్నారు. మంత్రులు మరింత సమర్థంగా, ప్రభావవంతంగా పనిచేయాలని సీఎం సూచించారు. సమస్యలు, సవాళ్లు దాటి సంక్షేమం, అభివృద్ధి ఇస్తున్నాం.. ఇప్పుడు పాలనలో వేగం పెరగాలంటూ మంత్రులకు, ఉన్నతాధికారులకు సీఎం స్పష్టం చేశారు.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, తద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగుపడి రాష్ట్ర వృద్ధి రేటు పెరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాల ఎస్పీలతో బదిలీల అనంతరం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని కఠినంగా హెచ్చరించారు.

**నేర రాజకీయాలకు వివేకా హత్య, సింగయ్య మృతి కేసులే నిదర్శనం**

ప్రస్తుత సమాజంలో నేరాల స్వరూపం మారిందని, రాజకీయాలను అడ్డుపెట్టుకుని నేరాలు చేసే సంస్కృతి పెరిగిపోయిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో రాజకీయ నాయకులు తమ అవసరాల కోసం నేరస్థులను వాడుకునేవారు. కానీ ఇప్పుడు నేరస్థులే రాజకీయ ముసుగు వేసుకుంటున్నారు. దీనికి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసే అతిపెద్ద ఉదాహరణ. ఆ హత్యను మొదట గుండెపోటుగా చిత్రీకరించారు, ఆ తర్వాత నాపై నెట్టే ప్రయత్నం చేశారు. సీబీఐ విచారణ కావాలని అడిగి, ఆ తర్వాత వద్దన్నారు. ఒకే కేసులో ఇన్ని మలుపులు దేశంలో మరెక్కడా చూసి ఉండరు. ఇది ప్రతి పోలీసు అధికారి అధ్యయనం చేయాల్సిన కేస్ స్టడీ," అని చంద్రబాబు వివరించారు.అలాగే, ఇటీవల జరిగిన సింగయ్య మృతి ఘటనను కూడా ఆయన ప్రస్తావించారు. "సొంత పార్టీ కార్యకర్త తమ కారు కింద పడి చనిపోతే, ఆ విషయాన్ని రెండు రోజుల పాటు దాచిపెట్టారు. వీడియోలు బయటకు రాకపోతే ఆ నిజం తెలిసేదే కాదు. పైగా, బాధిత కుటుంబంతోనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. ఇలాంటి క్రిమినల్ రాజకీయాలు నడుస్తున్న రోజుల్లో మనం ఉన్నామన్నది అధికారులు గుర్తించాలి," అని సీఎం అన్నారు.

**గత అనుభవాలతో శాంతిభద్రతల పటిష్టత**

తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం వంటి సమస్యలను ఉక్కుపాదంతో అణచివేశానని చంద్రబాబు గుర్తుచేశారు. "రాయలసీమలో ఫ్యాక్షన్‌ను రూపుమాపడానికి మా పార్టీ ప్రజాప్రతినిధులను సైతం అరెస్టు చేయించాను. అంత కఠినంగా వ్యవహరించడం వల్లే అది సాధ్యమైంది. బెజవాడలో రౌడీయిజాన్ని సమర్థులైన అధికారులతో అరికట్టాం. నాడు హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడటం వల్లే నేడు అదొక బ్రాండ్‌గా నిలిచింది," అని తెలిపారు. నక్సలిజంపై కఠినంగా వ్యవహరించినందుకే తనపై అలిపిరిలో దాడి జరిగిందని, అయినా తాను వెనక్కి తగ్గలేదని సీఎం అన్నారు.

**టెక్నాలజీతో నేరాల ఛేదన**

మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు వ్యవస్థ కూడా అప్‌డేట్ కావాలని చంద్రబాబు సూచించారు. "దర్యాప్తులో టెక్నాలజీని 100 శాతం ఉపయోగించుకోవాలి. టెక్నాలజీతోనే ఉత్తమ ఫలితాలు వస్తాయి. పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులో సీసీటీవీ ఫుటేజ్ లేకపోతే, ఆ నెపాన్ని ప్రభుత్వానికి అంటగట్టేవారు. టెక్నాలజీ సాయంతోనే వాస్తవాలు నిరూపించగలిగాం," అని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో రెచ్చిపోతున్న సైకోలను, మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే వారిని కఠినంగా అణచివేయాలని ఆదేశించారు.

# చంద్రబాబుకు మోసం వెన్నతో పెట్టిన విద్య

కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయంపై మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆగ్రహం వ్యక్తం చేసారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ చంద్రబాబుకి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను మోసం చేస్తూ వాళ్ల ఆశలపై నీళ్లు చల్లుతూనే ఉన్నాడని మండిపడ్డారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీల విషయంలో చంద్రబాబు, మంత్రులు చెబుతున్న అబద్ధాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజలు, మేధావులు వాస్తవాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం సామాజిక బాధ్యతగా పేదవాడికి అందించాల్సిన విద్య, వైద్యాన్ని ఎప్పటికప్పుడు విజయవంతంగా పక్కదారి పట్టించడం చంద్రబాబుకు అలవాటు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదల దగ్గర నుంచి యూజర్ ఛార్జీల పేరిట ముక్కు పిండి వసూలు చేయడమే తప్ప వారికి నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించాలన్న ఆలోచన చంద్రబాబుకు ఏనాడూ లేదు. పేదవాడు ఎప్పుడూ పేదరికంలోనే ఉండాలని.... మేం మాత్రం పెత్తనం చేయాలన్న ధోరణి చంద్రబాబుకు పుట్టుకతో వచ్చింది. ఎన్నిసార్లు అధికారంలోకి వచ్చినా చంద్రబాబుది కుక్కతోక వంకర బుద్ధి. ఎన్నికల ముందు ప్రజల నుంచి ఓట్లు దండుకోవడం కోసం కళ్లార్పకుండా ప్రజలకు అబద్దపు హామీలివ్వడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య.

**వైఎస్ జగన్ చారిత్రాత్మక నిర్ణయం**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు అనేది వైయస్.జగన్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం. మేధావులు, విజ్ఞులు కూడా దీనిపై ఆలోచన చేయాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో 11 మెడికల్ కాలేజీలు ఉంటే... 2019-24 తర్వాత వైయస్.జగన్ హయాంలో నీతిఆయోగ్ గైడ్ లైన్స్ ప్రకారం ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ ఉండాలన్న ప్రతిపాదనను అందిపుచ్చుకుని ఏకంగా 17 కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు వైయస్.జగన్ గారు తీసుకున్న నిర్ణయం మాకందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఇదే విషయాన్ని ఆయనతో ప్రస్తావిస్తే... ఏటా మనం ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.3వేల కోట్లు ఖర్చుపెడుతున్నాం, దానితో పోల్చుకుంటే వీటి నిర్మాణం కష్టం కాదని చెప్పారు.మరోవైపు కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులను మనం చూశాం. రాష్ట్ర విభజన తర్వాత అత్యాధునిక వైద్యం అందించే ఆసుపత్రులు హైదరాబాద్ లో ఉండిపోయాయి. అలాంటి పరిస్థితుల్లో మనం చెన్నై, బెంగుళూరులో కూడా ఆరోగ్యశ్రీ కింది చికిత్స పొందే అవకాశం కల్పించాం. కానీ శాశ్వతంగా మన రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందేలా తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి ఇదే మంచి సమయం అని ఏకంగా 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు నిర్ణయించారు.అయినా సొంత మీడియాలో తప్పుడు రాతలు..ప్రతి ప్రభుత్వ బోధనాసుపత్రి పరిధిలో 500 పడకల ఆసుపత్రి, మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలన్నింటినీ ఒకే గొడుగు కింద తీసుకొచ్చి అత్యుత్తమ వైద్య విద్యను, వైద్యాన్ని అందించే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ఇంత గొప్ప పనిని ప్రశంసించకపోగా.. తమ చేతిలో మీడియా ఉందని తప్పుడు రాతలు రాస్తూ, తప్పుడు ప్రచారంతో విద్యావంతులను సైతం తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50 శాతం సీట్లను కొంత రుసుముతో పేమెంట్ కోటా తరహాలో చేసి ఆ వచ్చిన మొత్తాన్ని ఆయా కాలేజీల నిర్వహణ, అభివృద్ధికి ఉపయోగించాలని ప్రతిపాదన చేస్తే... ఆ రోజు ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్, లోకేష్ లు దానిపైన కూడా తీవ్ర విమర్శలు చేశారు.తాము అధికారంలోకి వస్తే...ఆ విధానాన్ని రద్దు చేస్తాం.. పేదల సీట్లు అమ్ముకుంటారా అంటూ పెద్ద, పెద్ద మాటలు మాట్లాడారు. ఇవాళ అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం కాలేజీలనే ప్రైవేటుకు ధారాదత్తం చేస్తామనడం ఎంతవరకు సమంజసం. వాస్తవానికి ఇవాల ఉన్న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న ప్రవైటు ఆసుపత్రులన్నీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నియంత్రణలో పనిచేయాలి. కానీ వాటిని మనం ఏ మేరకు కంట్రోల్ చేయగలుగుతున్నామన్న విషయం అందిరికీ తెలిసిందే. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ రంగంలో ఉన్న వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేస్తామనడం దారుణం.

# అధికారం కోసమే రాజధానిపై జగన్ మాట మారుస్తున్నారు

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తీవ్రస్థాయిలో విమర్శించారు. అమరావతి రాజధాని అంశం సాధ్యం కాదని... విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని కట్టాలలని వైసీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొనడం తెలిసిందే. ఈసారి జగన్ అధికారంలోకి వస్తే విశాఖ నుంచి కాకుండా తాడేపల్లి నుంచే పాలన సాగిస్తారని కూడా సజ్జల వ్యాఖ్యానించారు. రాజధానిపై సజ్జల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో, శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ స్పందించారు.గతంలో అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు తెలిపిన జగన్, ఆ తర్వాత పూర్తిగా మాట మార్చారని నారాయణ గుర్తుచేశారు. "రాజధాని నిర్మాణానికి 30 వేల ఎకరాలు అవసరమని అసెంబ్లీలో స్వయంగా చెప్పిన వ్యక్తి జగన్. అప్పుడు చేతులెత్తి మద్దతు తెలిపి, అధికారం చేపట్టాక మూడు రాజధానుల పేరుతో ఒక పొలిటికల్ గేమ్ మొదలుపెట్టారు. ఇప్పుడు మళ్లీ అధికారం కోసం అమరావతి రాగం అందుకోవడం ప్రజలను మోసం చేయడమే అవుతుంది. ఇలాంటి రాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదు" అని ఆయన హితవు పలికారు.అమరావతి భౌగోళికంగా రాష్ట్రానికి అత్యంత అనుకూలమైన ప్రాంతమని మంత్రి నారాయణ వివరించారు. "విశాఖపట్నం, అనంతపురం, శ్రీకాకుళం వంటి సుదూర ప్రాంతాలకు కూడా అమరావతి రాష్ట్రానికి మధ్యలో ఉంటుంది. ఇక్కడికి రైల్వే, పోర్టులు, విమానాశ్రయాలు వంటి అన్ని రకాల రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి ఏ పార్టీ అయినా నిర్ణయాలు తీసుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలపై నారాయణ మాట్లాడుతూ, "సజ్జల పార్టీలో సీనియర్ నేత కాబట్టి ఆయన మాటలను పార్టీ అధికారిక అభిప్రాయంగానే పరిగణించాలి. నేను మంత్రిగా మాట్లాడితే అది ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్టే భావిస్తారు. అదేవిధంగా, సజ్జల వ్యాఖ్యలు కూడా వైసీపీ అంతర్గత ఆలోచనలకు ప్రతిబింబం" అని అన్నారు. గదిలో నలుగురైదుగురు వ్యక్తులు ఇచ్చే సలహాలు పాటిస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేయడం సరికాదని సూచించారు. "ఇలాంటి వైఖరితో ముందుకెళితే భవిష్యత్తులో వైసీపీకి ఇప్పుడున్న 11 సీట్లు కూడా దక్కడం కష్టమవుతుంది. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు" అని నారాయణ హెచ్చరించారు. వైకాపా అధ్యక్షుడు జగన్‌కు రాజధానిపై స్పష్టత లేదని మంత్రి నారాయణ విమర్శించారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..రాజధానిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. "రాజధానికి 30వేల ఎకరాలు కావాలని అసెంబ్లీలో జగనే చెప్పారు. ఆ తర్వాత పొలిటికల్ గేమ్‌తో మూడు ముక్కలాట ఆడారు. ఏ పార్టీ అయినా.. ప్రజల అభిప్రాయం ప్రకారం రాజకీయం చేయాలి. అనంతపురం, శ్రీకాకుళానికి అమరావతి సెంటర్ పాయింట్‌లో ఉంది. అమరావతికి రైల్వే కనెక్టివిటీ, పోర్టు, ఎయిర్ పోర్టు దగ్గరలోనే ఉన్నాయి. రాజధానిగా అమరావతిని అంగీకరించి అసెంబ్లీలో జగన్ కూడా చేతులెత్తారు. మళ్లీ ప్రభుత్వం రాగానే మాట మార్చారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని.. మళ్లీ అధికారం కోసం అమరావతి అని మాట మార్చడం కరెక్ట్ కాదు.ఇలా చేస్తే భవిష్యత్‌లో ప్రజలు ఆ 11 సీట్లు కూడా ఇవ్వరు. గదిలో కూర్చొని నలుగురైదుగురు ఇచ్చే సలహాలు పాటించకూడదు. సజ్జల ఆ పార్టీలో సీనియర్‌నేత.. ఆయన చెబితే వైకాపా చెప్పినట్టే కదా. వారి పార్టీ అభిప్రాయమే ఆయన చెప్పారు. నేను మంత్రిగా మాట్లాడితే సీఎం చంద్రబాబు చెప్పినట్టే కదా. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అమరావతి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు కలిపి భవిష్యత్తులో మహా నగరంగా చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన" అని మంత్రి నారాయణ వివరించారు.విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా మూలాలు ఎక్కడున్నాయో కనుక్కొనేందుకు దృష్టి పెట్టామని మంత్రి నారాయణ తెలిపారు.

# ఐదు గంటల హడావుడి: ఖర్గే

ప్రధాని మోదీ కనీసం ఐదు గంటలైనా గడపలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ప్రచారానికి, విదేశాల్లో పర్యటనలకు ఉన్న సమయం ప్రజల మధ్య గడిపేందుకు ఆయనకు దొరకలేదా అని నిలదీశారు. ప్రధాని మోదీ తల్లిని అవమానించారంటూ బీజేపీ చేసిన ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ ఐటీ సెల్‌పై ఢిల్లీలోని నార్త్ అవెన్యూ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. కృత్రిమ మేధ సాయంతో కాంగ్రెస్ బిహార్ శాఖ రూపొందించి, సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన వీడియోపై అభ్యంతరం తెలుపుతూ ఫిర్యాదు చేసింది. ప్రధాని మోదీ, ఆయన తల్లి హీరాబెన్ పోలికలు ఉన్న పాత్రలతో కాంగ్రెస్ ఆ వీడియోను సృష్టించింది. 'సాహెబ్ కలలోకి వచ్చిన అమ్మ' పేరుతో హిందీలో రూపొందించిన ఆ వీడియోలో మోదీని తల్లి తిడుతున్నట్టు ఉంటుంది. 'ఈ రోజు ఓట్ చోరీ పూర్తయింది. ఇక నిద్రపోదాం' అని మోదీ పాత్రధారి అనడం అందులో కనిపిస్తుంది. దానిపై తల్లి పాత్రధారి స్పందిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం తన పేరును దుర్వినియోగం చేస్తున్నావంటూ మందలిస్తుంది. 'నోట్ల రద్దు వేళ నన్ను లైనులో నిలబెట్టావు. అనంతరం నా కాళ్లు కడుగుతూ రీల్స్ చేశావు.

ప్రజలతో గడపలేక పోయారంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో వర్గవైషమ్యాలతో రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్న వారిని ఈ పర్యటనతో మోదీ ఘోరంగా అవమానించారన్నారు. మోదీ పర్యటనను ఆయన పిట్ స్టాప్‌గా అభివర్ణించారు. 'రెండేళ్లకుపైగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనల్లో సుమారు 300 మంది చనిపోగా, 1,500 మంది గాయపడ్డారు. మరో 67 వేల మంది నిరాశ్రయులయ్యారు. ఇంత జరుగుతున్నా ఇప్పటివరకు అటువైపు కన్నెత్తి కూడా చూడని ప్రధాని మోదీ ఇప్పుడు హడావుడిగా ఇంఫాల్ నుంచి చురాచాంద్‌పూర్ వరకు రోడ్ షో చేపట్టడమేంటి?'అంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. సహాయ శిబిరాల్లోని ప్రజల మొర ఆలకించకుండా పిరికితనంతో తప్పించుకోవడానికే మోదీ షో చేపట్టారని ఎక్స్‌లో ఖర్గే వ్యాఖ్యానించారు. పర్యటనకు వెళ్లిన మోదీ ఘనమైన స్వాగత కార్యక్రమాలను ఏర్పాటు చేయించుకోవడం బాధితుల గాయాలను మరింతగా పెంచడమేనన్నారు. ఇలాంటి చర్యలతో మోదీలో పశ్చాత్తాపం గానీ, అపరాధ భావన కానీ లేవని వెల్లడవుతోందన్నారు. మణిపూర్‌లో అశాంతి కొనసాగుతున్న గత 864 రోజుల సమయంలో 46 విదేశీ పర్యటనలు చేసిన మోదీకి, మన పౌరులతో రెండు సానుభూతి మాటలు పంచుకునే తీరికే దొరకలేదా అని ప్రశ్నించారు. మణిపూర్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా అసమర్థత బయటపడిందన్నారు. దీన్నుంచి తప్పించుకునేందుకు మాత్రమే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారని ఖర్గే ఆరోపించారు. మీ రాజ్యధర్మం ఎక్కడికి పోయిందంటూ 2002లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అప్పట్లో గుజరాత్ సీఎంగా ఉన్న మోదీ ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖర్గే ప్రస్తావించారు. ఇలా ఉండగా, 28 నెలలుగా ఎదురుచూస్తున్న మణిపూర్ ప్రజలతో

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరును ఎందుకు ముద్రించలేదు.. ప్రజా సంఘాల సూటి ప్రశ్న



**డాక్టర్ బి.ఆర్ కోనసీమ సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అని నామకరణం చేసిన ప్రభుత్వం ఎందుకు ఉమ్మడి జిల్లా పేరును ప్రకటించడంలో అంతర్యం ఏమిటని ప్రజా సంఘాల నాయకులు సూటి ప్రశ్న వేస్తున్నారు. రాజ్యాంగ నిర్మాత పేరు నామకరణం చేసి ఆయన పేరును రేషన్ కార్డులలో ముద్రించకుండా ఉండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం నియోజక వర్గంలో ఇటీవల రేషన్ స్మార్ట్ కార్డు లను ప్రభుత్వం పంపిణీ చేసింది, ఈ స్మార్ట్ కార్డు పై గెజిట్ అయిన జిల్లా పేరు డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా,అని ముద్రించకుండా, కొన్ని స్మార్ట్ కార్డు లపై, ఈస్ట్ గోదావరి అని ముద్రించడం జిల్లాలో వివాదాలు సృష్టించడానికే అని స్పష్టంగా అర్థం అవుతుందని వాపోయారు. డా.బి.ఆర్. అంబేద్కర్ పేరు వింటేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెమటలు పడుతున్నాయని, ఆయన పేరును చేతితో రాయడానికి, నోటితో చదవడానికి ప్రభుత్వానికి ఎందుకు భయం పుట్టిందని మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, అలాగే భార్యకు భర్త తండ్రి అవుతాడాని తప్పుడు ముద్ర వేయడం పై ప్రభుత్వం సమాధానం చెప్పాలి, ప్రభుత్వ అధికారులకు, ముఖ్యంగా జిల్లా కలెక్టర్, యం ఆర్ వో, ముఖ్యమంత్రి,కి, అలాగే స్థానిక యం యల్ ఏ కి, తెలియకుండానే ఇలా జిల్లా పేరు మార్చి ముద్రణ జరిగిందా అని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి : చీకురుమెల్లి రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వం పై మండి పడ్డారు, తక్షణమే, ఇచ్చిన స్మార్ట్ కార్డు లను వెనక్కి తీసుకుని, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గా ముద్ర వేసి విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నూతన ఎంపీ ఓ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం ఆలూరు మండల కార్యాలయం ఎంపీ ఓగా అదనపు బాధ్యతలు స్వీకరించిన రాజలింగం ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో ఆలూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర విజయ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు భాస్కర్, నాయకులు వెల్మ గంగారెడ్డి, బీరయ్య, రాము, కిరణ్ తదితరులు ఉన్నారు.

# క్షత్రియ మహిళ ఉపాధ్యాయులకు సన్మానం..



క్షత్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్ 15: (అఖండ భూమి న్యూస్) :** ఆర్మూర్, విద్యతోనే మహిళలు ఉన్నత స్థాయిలో రాణించగలిగి గుర్తింపు పొందుతారని క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగా మోహన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ చెప్పారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ కళ్యాణ మండపంలో సోమవారం మహిళా మండలి ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయినిలకు సన్మానించారు. సన్మాన కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్, న్యాయవాది సంగీత ఖాందేశ్, గటడి స్వాతిలు చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షత్రియ కుటుంబాలలోని పిల్లలందరికీ కష్టపడి ఉన్నత చదువులు చదివించాలని కోరారు. ముఖ్యంగా ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరం అన్నారు. మహిళలు చదువుకుంటే కుటుంబం బాగుంటుందన్నారు. నేటి రోజుల్లో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో చదువుకోవడం వలన రాణించగలుగుతున్నారని వివరించారు. చదువు పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. అనంతరం మహిళా మండలిలోని సభ్యులైన ఉపాధ్యాయులు పండిత్ వినీత, గటడి స్వాతి, పడాల్ మమత, సాత్ పుతె రూప, గటడీ గీత, ఖండోభ అనిత, ఘటడి మమత, రంజిత, రెడ్డి గీత, అల్జాపూర్ రేణు, నాగమణి, చందు వనిత, శాంతి, లత, గంగామణి లకు పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు డీజే సులోచన, హజారి అనసూయ, అల్జాపూర్ రేవతి, బొచ్కర్ వీణ, సాత్ పుతే మంజుల, గుజరాతి గీత, డీజే లత, బొచ్కర్ ప్రమీల, బాదం సునంద, బాదాం రజిత, సంతని మధుమతి, సంతని ప్రసన్న, గుజరాతి లలిత, గుజరాతి లక్ష్మి, దొండి సునీత తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లిలో మండల స్థాయి క్రీడా పోటీలు





**చెరుకుపల్లి సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లిలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీల్లో డివిజన్ స్థాయికి సెలెక్ట్ అయిన కబాడీ క్రీడాకారులను అభినందిస్తున్న మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నాకు క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్నిస్తాయని విద్యార్థులు ఎంతో దృఢంగా ఉంటారని శ్రీయుత పులి లాజర్ తెలియజేశారు మరియు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు జీ.... ఇదిగో మేం కట్టిన మెడికల్ కళాశాల

రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా కేక్ కటింగ్





**రాజమహేంద్రవరం: సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పేద విద్యార్థులను డాక్టర్ విద్యను అందించాలనే సదుద్దేశంతో తాము ఆనాడు జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ లు ఏర్పాటు చేసి నిర్మించడం జరిగిందని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల్ కృష్ణ అన్నారు. సోమవారం రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా రాజమండ్రి మెడికల్ వద్ద ఎమ్మెల్యే లు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ ,రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తాము కృతి నిశ్చయంతో రాష్ట్రంలో మెడికల్ కళాశాల ను ఏర్పాటు చేసి కొన్నింటిని పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే సీఎం చంద్రబాబు తో పాటు కూటమి నాయకులు రాష్ట్రంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలు జరగలేదని, మొండి గోడలతో దర్శనమిస్తున్నాయిని ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. ఇదిగో చంద్రబాబు చూడండి... తమ హాయంలో రాజమండ్రి లో నిర్మించిన మెడికల్ కళాశాల అంటూ ఆయన మెడికల్ కళాశాల ను చూపించారు. కానీ నాడు మేము నిర్మించిన మెడికల్ కళాశాలలో కి తమను వెళ్లనీయకుండా మీ పోలీసు యంత్రాంగం తో కట్టడి చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు, కూటమి నాయకులు కళ్ళు తెరిచి రాష్ట్రంలో లోని మెడికల్ కళాశాలను చూడాలని హితవు పలికారు. కాగా అంతకుముందు ముందు మెడికల్ కళాశాలలోకి వైసీపీ నాయకులను వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కళాశాల గేటు బయట వైసీపీ నాయకులు కేసు కట్ చేశారు.

# విద్యార్థులకు టైలు బహుకరించిన. కళా రత్నం వెంకటేశ్వరరావు



**పుల్లలచెరువు సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఎస్సీపాలెం నందు విద్యను అభ్యసించుచున్న విద్యార్థులకు. కళా రత్న కె వెంకటేశ్వరరావు ఆరు వేల రూపాయల ఖర్చు చేసి టైలు స్కూల్ యూనిఫామ్ మీదికి బహూకరించారు . అనంతరం కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువత సమగ్ర అభివృద్ధికి విద్యార్థుల శ్రేయస్సు చాలా ముఖ్యమైనది. పాఠశాలల్లో సానుకూల వాతావరణాన్ని పెంపొందించడం వల్ల విద్యార్థుల విద్యా విజయానికి తోడ్పడటమే కాకుండా వారి ఆత్మవిశ్వాసం, స్వయంప్రతిపత్తి, ఆత్మగౌరవం మరియు సహచరులు మరియు పెద్దలతో ఆరోగ్యకరమైన సంబంధాలను ఏర్పరచుకునే సామర్థ్యం కూడా పెరుగుతాయి. శ్రేయస్సును నొక్కి చెప్పడం ద్వారా, పాఠశాలలు ప్రతి విద్యార్థి విలువైనదిగా మరియు అనుసంధానించబడినట్లు భావించే సమాజాన్ని సృష్టించగలవు, ఇది వారి ప్రస్తుత మరియు భవిష్యత్తు జీవితాలకు చాలా అవసరం. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ జయరాం రెడ్డి. ఉపాధ్యాయురాలు కనకరత్నం. స్కూల్ సిబ్బంది టై బహూకరించిన వెంకటేశ్వరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# 17 నుండి "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ "

## మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు

## వైద్యధికారి డాక్టర్ గంగాధర్



**గుంతకల్ సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం సెప్టెంబర్ 17 తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు పట్టణంలో "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ " కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పిపి యూనిట్ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ గంగాధర్ తెలిపారు. సోమవారం భాగ్యనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు, 2 వారాలపాటు ," స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ " "(ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం)అను సమగ్ర ఆరోగ్య ప్రచార మరియు సేవా కార్యక్రమము నిర్వహించి వలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేయడమైనది అన్నారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యాలు ఆయన వివరించారు. మహిళ ఆరోగ్యం పై అవగాహన పెంచడం, మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషక ఆహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి, చేయడం అనగా తమ జీవనోపాధికి శక్తివంతంగా, పని చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడానికి అందుకు దోహదం పడటం జరుగు తుందన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రం, భాగ్య నగర్, గుంతకల్లు లో, సెప్టెంబర్, 17 న ప్రత్యేక వైద్య శిబిరాలు వైద్య నిపుణులు మరియు పారా మెడికల్ సిబ్బంది ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్ శాఖ, డి ఆర్ డి ఏ, మొదలగు శాఖల సమన్వయంతో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అరుణ, ఎం పి హెచ్ ఎ (ఎఫ్), వార్డు హెల్త్ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల పై వేటుపడేనా... ?

## విధుల పట్ల ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న సచివాలయం ఉద్యోగులు...

## అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు కూడా పెట్టనివైనం ...

## మొక్కుబడిగా మూమెంట్ రిజిస్టర్ ..

## మెమోలు జారీచేసిన ఎంపీడీవో సుహాసినమ్మ..













**వెల్దుర్తి సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) :** విధుల పట్ల అలసత్వం వహిస్తున్న ఉద్యోగులపై సస్పెండ్ వేటు పడుతుందా లేదా అన్న కోణంలో గ్రామ ప్రజలు గుసగుసలు వినపడుతున్నాయి. అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు కూడా చేయకుండా మొక్కుబడిగా మూమెంట్ రిజిస్టర్ను వదిలేసిన వైనం సోమవారం చోటు చేసుకుంది. సచివాలయాన్ని పాత్రికేయులు సందర్శించి వెళ్లగా .. కాలి కుర్చీలు, సేవలు అందని విధంగా దర్శనమిస్తున్నాయి. దీంతో సమాచారం తెలుసుకున్న మండల అభివృద్ధి అధికారిని సుహాసినమ్మ మెమోలు జారీ చేసినట్లు విశ్వసనీయత సమాచారం. మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో గత వారం నుండి సచివాలయం ఉద్యోగులు ఇష్ట రాజ్యంగా విధులు విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఉద్యోగుల పనితీరు చెప్పేదొకటి.. చేసేది మరొకటిగా సచివాలయ ఉద్యోగుల తీరు అద్దం పట్టింది. సచివాలయం ఉద్యోగుల పనితీరు పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక మండల అధికారులు గ్రామ సచివాలయాన్ని పర్యవేక్షించడం జరిగింది. అయినా ఆ ఉద్యోగులలో ఎటువంటి మార్పు రాకపోవడంతో ఎంపీడీవో సుహాసినిమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు విధుల పట్ల జాగ్రత్తగా ఉండకపోతే మీ పైన చర్యలు తీసుకుంటామని పలుమార్లు హెచ్చరించిన సచివాలయ ఉద్యోగులలో విడుదల పట్ల నిముఖుని రెట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో సోమవారం ఎంపీడీవో సుహాసనమ్మ వీధుల పట్ల కలసతం వహించినటువంటి సచివాలయ సిబ్బందికి మెమోలు జారీ చేయడం జరిగింది. ఇప్పటికైనా సచివాలయ ఉద్యోగులకు మార్పు రాకపోతే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సస్పెండ్ కు వేటు వేసేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.

# కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రులు, జిల్లా కలెక్టర్

## స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన జిల్లా అధికారులు





**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అమరావతి రాష్ట్ర రాజధాని లోని వెలగపూడి సచివాలయం లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ల సమావేశంలో సోమవారం తొలి రోజు తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం 15 నెలల పాలన పూర్తి చేసుకుందని, దేశాన్ని నెంబర్ 1 స్థాయికి తీసుకెళ్లే ఆకాంక్షతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో నుండి 4వ స్థానానికి చేరిందని, మరో 22 ఏళ్లలో స్వాతంత్ర్యం వందేళ్లు పూర్తి అయ్యే సమయానికి భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సంస్కరణలు వద్దన్న రాజకీయ పార్టీలు గతంలో మనుగడ కోల్పోయినట్లు గుర్తు చేశారు. కేంద్రం వికసిత్ భారత్ 2047 ప్రణాళికను రూపొందించగా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర విజన్ 2047ను సిద్ధం చేసిందని, ఇది అధికారులందరికీ మార్గదర్శిగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం వృద్ధిరేటు 10.5 శాతం ఉందని, ఈ ఏడాది తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు తీసుకెళ్లే లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. 2029 నాటికి రాష్ట్ర జీఎస్డీపీని రూ.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.4.67 లక్షలకు చేర్చడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ఆర్థిక అసమానతలను తగ్గించడం తమ విధానమని, జిల్లాల రూపురేఖల్ని మార్చడంలో కలెక్టర్ల బాధ్యత అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు మేరకు స్థానిక కలెక్టరేట్ లోనీ సమావేశ మందిరం నుండి జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఇతర జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఆసిస్ట్ సంస్థ ద్వారా మంచినీటి వసతి కల్పిస్తాం.






**పుల్లల చెరువు, (సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆసిస్ట్ సంస్థ ద్వారా గారపెంట చెంచులకు మంచి నీటి వసతి కల్పిస్తామని పుల్లల చెరువు ఏరియా కోఆర్డినేటర్ ఏ.శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని గారపెంట చెంచుగూడెం లో ఆసిస్ట్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఉచిత మొబైల్ ఆధార్ క్యాంపు ను స్థానిక ఆశ్రమ పాఠశాల వాద్ద ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, చెంచు గిరిజనులకు బోర్ వెల్ వేయించడం,రిపేర్ ఉన్న వాటిని బాగుచేయించడం, గూడెలలో మంచినీటి ట్యాంకులు కట్టించి మంచినీటి వసతి కల్పిస్తామన్నారు. అలాగే పంట భూమి ఉన్నవారికి ఉచితంగా మొక్కలను పంపిణీ చేసి వారి వ్యవసాయాభివృద్ధికి ఆసిస్ట్ సంస్థ ద్వారా తోడ్పడుతామన్నారు.పిఎంయూ ఏపీఐవో మధుసూదనరావు మాట్లాడుతూ, గ్రామంలో ఆధార్ కార్డులు లేని వారిని గుర్తించి వారికి పుట్టిన తేదీ సర్టిఫికెట్స్ లేకపోతే డొమైసిల్ సర్టిఫికెట్స్,,ఆధార్ లేనివారికి ఆధార్ న్యూ ఎన్రోల్మెంట్ చేయించడం జరుగుతుందన్నారు.కొత్త రేషన్ కార్డులు,ఓటు కార్డులు,ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు,బ్యాంక్ ఖాతాలు,అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం లాంటి పథకాల ను చెంచు గిరిజనులు లబ్ధి పొందేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.ఇప్పటివరకు 30 కొత్త ఆధార్ కార్డులు,,45 వివిధ రకాల ఆధార్ అప్డేట్ సేవలను అందించామన్నారు. చెంచులందరి కొత్త ఆధార్,అందరికి అప్డేట్ సర్వీసులు పూర్తి అయ్యేవరకు ఆధార్ క్యాంపు నిర్వహిస్తామన్నారు.వివిధ రకాల కార్డుల్లో పేరు లేనివారికి పేర్లు చేర్పించడం జరుగుతుందని,ఆధార్ కార్డులను ప్రింట్ చేసి లామినేషన్ కూడా చేసి ఉచితంగా అందిస్తామన్నారు.పాఠశాల హెచ్ఎమ్ వెంకట రమణ మాట్లాడుతూ, గూడెంలో బాల్య వివాహాలను నిర్మూలించామని,ప్రజలలో చైతన్యం కలిగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు ఫీల్డ్ కోఆర్డినేటర్ హనుమంతరావు వైపాలెం ఫీల్డ్ కోఆర్డినేటర్ దారా. వెంకట్రావు,కమ్యూనిటీ ఆర్గనైజర్స్ ఎన్. రాజ్యలక్ష్మి,కె.శామ్యూల్,పి.పొలయ్య,వెంకటేశం, బాల లక్ష్మీ బాయి,గ్రామ సర్పంచ్ తాటి.లక్ష్మీ,ఐటిడిఎ,పొదుపు సభ్యులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 16-09-2025

# జగన్ ది దగా డీఎస్సీ.. చంద్రబాబుది మెగా డీఎస్సీ: ప్రత్తిపాటి

హామీల అమల్లో కూటమిప్రభుత్వ మరో ఘనత ...

జగన్ దగా డీఎస్సీతో నిరుద్యోగుల్ని వంచిస్తే.. లోకేశ్ మెగా డీఎస్సీతో వారి కలలు నిజం చేశాడు

డ్రాఫ్ట్ కీ అభ్యంతరాలు, 100న్యాయవివాదాలు అధిగమించి లోకేశ్ యువత కలలు నిజం చేశాడు ..

2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలభర్తీ, ఏటా జాబ్ క్యాలెండర్ పేరిట జగన్ రాష్ట్రయువతకు పంగనామాలు పెట్టాడు

**చిలకలూరిపేట సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఏటా మెగాడీఎస్సీ అమలు చేస్తానని చెప్పిన జగన్.. ఐదేళ్లు అధికారంలో ఉండి దగా డీఎస్సీ అమలుచేశాడు. రాష్ట్ర యువతను వంచించి, వారి కలలను భగ్నం చేశాడు. వారి జీవితాలను గంజాయి.. డ్రగ్స్.. కల్తీ మద్యానికి బానిసల్ని చేసి రాష్ట్రప్రగతికే ప్రతిబంధకుడిగా మారాడు. యువత శక్తియుక్తుల్ని నిర్వీర్యం చేసి, దేశ ఆర్థికాభివృద్ధికే అడ్డుపడ్డాడు. సీపీఎస్.. పీఆర్సీ అమలుపై తనను ప్రశ్నించారన్న అక్కసుతో జగన్ ఉపాధ్యాయులపై కక్షకట్టి, వారితో చేయకూడని పనులు చేయించాడు. వారు తనకు వ్యతిరేకంగా పనిచేస్తారన్న దురుద్దేశంతో చివరకు ఎన్నికల విధుల నుంచి తప్పించడానికి కుట్రలు పన్నాడు.



**టీడీపీ హయాంలోనే 2లక్షల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం మరో ఘనత సాధించింది. టీడీపీ అంటే డీఎస్సీ.. డీఎస్సీ అంటే టీడీపీ అని మరోసారి నిరూపితమైంది. 2014-19లో 18వేల పోస్టులతో డీఎస్సీ అమలుచేసిన చంద్రబాబు ప్రభుత్వం, నేడు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీకి కార్యరూపమిచ్చింది. 1994 నుంచి నేటివరకు టీడీపీ హయాంలోనే రాష్ట్రంలో 2లక్షల (1,96,219) టీచర్ పోస్టులు భర్తీకావడం చారిత్రాత్మక మైలురాయి అనే చెప్పాలి.

**అభ్యంతరాలు.. న్యాయ వివాదాలు అధగమించి మెగాడీఎస్సీ ప్రక్రియ పూర్తిచేయడం లోకేశ్ కే సాధ్యమైంది.**

విద్యాశాఖ మంత్రి లోకేశ్ పట్టుదల, పక్కా ప్రణాళికతో వైసీపీ ప్రభుత్వానికి సాధ్యం కాని మెగా డీఎస్సీ అమలు ఆచరణసాధ్యమైంది. డ్రాఫ్ట్ కీ అభ్యంతరాలు, 100కు పైగాన్యాయ వివాదాలను అధిగమించి లోకేశ్ కేవలం 150 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తిచేయడం అసామాన్యం.. అనితరసాధ్యం. నాడు-నేడు పేరుతో రాష్ట్ర విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన వైసీపీ ప్రభుత్వ అనాలోచిత విధానాల స్థానంలో లోకేశ్ ప్రవేశపెట్టిన నూతన సంస్కరణలు రాష్ట్ర విద్యారంగాన్ని జాతీయస్థాయిలో పురోగమింపచేస్తున్నాయి. విద్యారంగాన్ని వృద్ధిచేయడమంటే పాఠశాలలకు రంగులు వేయడం కాదని, భావిభారత పౌరులైన చిన్నారుల ప్రతిభాపాటవాలను పెంపొందించడమనే సత్యాన్ని లోకేశ్ అక్షరాలా నిజం చేశారు.. ప్రాథమిక స్థాయి నుంచే విద్యాబోధనలో నూతన పాఠ్యాంశాలు, సాంకేతిక విద్యకు ప్రాధాన్యమిస్తూ చిన్నారుల జీవితాలను సన్మార్గంలో నడిపిస్తున్నారు. ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించే క్రమంలో గతప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుబడుల విద్యావిధానం స్థానంలో లోకేశ్ 9 బడుల విధానాన్ని ప్రవేశపెట్టారు. విద్యవిలువ తెలిసిన వ్యక్తి కనుకే, రాష్ట్ర విద్యారంగం లోకేశ్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా నిలిచే దిశగా ముందుకు సాగుతోంది. డీఎస్సీ తుది జాబితాలో చోటు దక్కని వారు నిరుత్సాహ పడవద్దని, ఏటా డిఎస్సీ నిర్వహణతో అర్హులైన వారికి తప్పక న్యాయం చేస్తామన్న మంత్రి లోకేష్ ప్రకటన స్వాగతించవలసిన అంశం. అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# భారీ నష్టాల నుండి రైతులను ఆదుకోవాలి








**సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) ఆదోని రూరల్:** వరస అతివృష్టి,అనావృష్టితో వ్యవసాయ రంగం రైతంగానికి పూర్తిస్థాయిలో భారం అవుతుందని,ఈ ఏడాది ఎడతెరపు లేకుండా కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతూ . ఏపీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ సీనియర్ నాయకులు కె.అజయ్ బాబు గారు, సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, .ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మాదిరి ఎల్లప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తూరు గంగన్న ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు శివ రాములు.మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలను అధిగమించి వ్యవసాయం చేస్తున్న రైతాంగం తీవ్రస్థాయిలో అప్పుల పాలయ్యి వలసల బాట పడుతున్న ప్రభుత్వానికి పట్టినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. 20 రోజుల పాటు కురిసిన వర్షం, ఎనిమిది రోజులు గ్యాప్ తో మరో పది రోజుల కురిసిన వర్షానికి పంట సాగు నీట మునిగే పూర్తిగా నాశనం అయిందన్నారు. తూర్పు ప్రాంతం ఎర్ర రేగడి నేలల్లో పత్తి చేతుకొస్తున్న క్రమంలో అధిక వర్షాలతో పత్తి కాయ కుళ్ళిపోయి, పగిలిన పత్తి నీటిలో కలిసిపోయి నేలరాలిందన్నారు. అతివృష్టి, అనావృష్టిని లెక్కచేయకుండా అతి కష్టకాలంలో వ్యవసాయం చేస్తూ వచ్చిన అరకొర దిగుబడిని కూడా కనీసం మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయకుండా ప్రభుత్వం వ్యవసాయ రంగం పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని చాటుకుంటున్నారు.దేశంలో రైతే రాజు అన్న నినాదం ఏ మేరకు ఆచరణలోకి వస్తుందో పాలకులు గమనించాలన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అన్న విషయాన్ని మరోసారి పాలకులు గమనించి, నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందజేసి వ్యవసాయం పట్ల ఉన్న చిత్తశుద్ధిని ప్రభుత్వం చాటుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండిగిరి శేషప్ప, నాగేష.రంగయ్య, చిన్న ఉచ్చన్న,మంజునాథ్,చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం వాసుదేవ వీధిలో గణపతి నవరాత్రుల మహా అన్నదానం



నాలుగు వేల మంది భక్తులు తీర్థ ప్రసాదం స్వీకరణ



**గోకవరం,సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):**తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల వాసుదేవ వీధి శనివారం రోజు ఆధ్యాత్మిక మహోత్సవానికి వేదికైంది. గణపతి నవరాత్రుల సందర్భాన్ని పురస్కరించుకొని వాసుదేవ బాబి, మహిపాల బ్రదర్స్ అండ్ సన్స్ ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ సహకారంతో గ్రామ ప్రజల భాగస్వామ్యంతో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వివరాల ప్రకారం, తొమ్మిది రోజుల పాటు విగ్నేశ్వరునికి విశేష పూజలు, వ్రతాలు, భక్తి సత్సంగాలతో నవరాత్రి వేడుకలు కొనసాగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల ముగింపుగా, శనివారం ఉదయం నుండి మహా అన్నదానాన్ని ప్రారంభించారు. సుమారు నాలుగు వేల మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో నిండిపోయాయి. మహిళలు, యువత, పిల్లలు అందరూ సేవా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో విగ్నేశ్వరునికి ప్రార్థనలు చేస్తూ, అన్నదానాన్ని ఆధ్యాత్మిక పండుగలా అనుభవించారు. గ్రామస్తులు ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఏడాది మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. స్వామివారి ఆశీస్సులతో అన్నదానం నిరంతరం కొనసాగాలని ఆలయ కమిటీ సభ్యులు సంకల్పం వ్యక్తం చేశారు.

# జీతాలు చెల్లించాలంటూ ప్రభుత్వ వైద్యశాల వద్ద పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

**యర్రగొండపాలెం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పెండింగ్ లో ఉన్న 7నెలల వేతనాలు విడుదల చేయాలని,తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యర్రగొండపాలెం ప్రభుత్వం ఏరియా వైద్యశాలలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ విధులు బహిష్కరించి సోమవారం ఏపీ ప్రభుత్వ వైద్యశాల పారిశుద్ధ్య కార్మికుల యూనియన్,సిఐటియు ఆధ్వర్యంలో వైద్యశాల ముందు ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికే ఎం రఫీ మాట్లాడుతూ కార్మికుల వేతనాల నుంచి కట్ చేసిన పీఎఫ్ నగదును వారి ఖాతాలలో జమ చేయాలని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న 7నెలల వేతనాలు విడుదల చేయాలని అన్నారు.కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని అన్నారు.కార్మికులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ ఇచ్చే వేత్తనాన్ని కూడా నెల నెల ఇవ్వకుండా నెలల తరబడి కార్మికులకు వేతనాలు పెండింగ్ లో ఉంచటం పద్ధతి కాదని ఆయన ఖండించారు.వేతనాలు చెల్లించకుండా కార్మికుల చేత పనిచేస్తున్న ఫస్ట్ ఆబ్జెక్టివ్ ప్రైవేట్ లిమిటెడ్ ఏజెన్సీ విజయవాడ వారు తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల వేతనాలు నుండి పిఎఫ్ పేరుతో నగదు కట్ చేస్తూ వారి పిఎఫ్ ఖాతాలకు జమ జమ చేయకుండా, కాంట్రాక్టర్ షేర్ ను కూడా జమ చేయడం లేదని అన్నారు.పిఎఫ్ సంబంధించిన ఎటువంటి సమాచారాన్ని కాంట్రాక్టర్ తెలియచేయకుండా కార్మికులను ఇబ్బందుల గురిచేస్తున్నారని అన్నారు. జీతాలు అందకపోవడంతో కుటుంబాలు గడవక అప్పులు చేసి జీవనం సాగిస్తున్నారని అన్నారు.వైద్యశాలలో రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు జీతాలు అందకపోవడంతో సరైన ఆహారం లేక కార్మికుల కుటుంబాలు అనేక రోగాల గురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.100 పడకల ఆసుపత్రి తగ్గట్లుగా పారిశుద్ధ కార్మికులు లేకపోవడంతో పని భారం పెరిగిందని,కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు.కార్మికులు సమస్యల గురించి ఉన్నత అధికారులకు,వైద్యశాల సూపరింటెండెంట్ కు ఎన్ని సార్లు చెప్పిన సమస్య పరిష్కరించలేకపోయారని అన్నారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు,పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే ఏ క్షణమైనా సమ్మెకు దిగుతామని అన్నారు.ఈ ధర్నా విషయం డిఎంహెచ్ఓ దృష్టికి వెళ్లటంతో వెంటనే స్పందించి ఆర్ఎంఓకు ఆదేశాలు జారీ చేశారు.ఆర్ యంఓ ధర్నా వద్దకు వచ్చి ఈ నెల 19వ తేదీ లోపు పెండింగ్ వేతనాలు విడుదల చేస్తామని హామీ ఇవ్వటంతో ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు సిహెచ్ యోగమ్మ,కందుల కాశిరెడ్డి,జి వెంకటేశ్వర్లు,కే పుల్లమ్మ,బివి చెన్నమ్మ,ఎం నయోమి,కే నర్సమ్మ,నాగేంద్ర,డి రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.




## నల్లమల అటవీ ప్రాంతానికి చెందిన శ్రీశైల మండల ప్రాజెక్ట్ సున్నిపెంట ప్రభుత్వహాస్పిటల్ కి గైనకాలజిస్ట్ని ఏర్పాటు చేయాలి అని తహసిల్దార్ వారిని కోరిన బిజెపి నాయకులు



**సున్నిపెంట, సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ-శ్రీశైల మండలం అధ్యక్షులు చదువుల శ్రీను ఆధ్వర్యంలో స్థానిక సునిపెంట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, అనస్తిషియా ,స్త్రీ వ్యాధి నిపుణులు,వైద్యులు లేక శ్రీశైలం మండలంలోనీ మహిళలు ప్రసవ సమయంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.నిండు గర్భిణీ స్త్రీలు సుదూర ప్రాంతాలకు పోయి ఆర్థిక భారంతో వైద్యం చేయించుకోవాలసి వస్తుందని, సుదూర ప్రాంతాలకు పోయి ప్రసవ వైద్యం చేయించుకోవాలంటే రోడ్డు మార్గం సరిగా లేక ఘాట్ రోడ్డులో ఇబ్బందులకు గురి అవుతున్నారని, తక్షణమే వైద్య యంత్రాంగం స్పందించి శ్రీశైలం ప్రాజెక్టువైద్యశాలలో శాశ్వతంగా గైనకాలజిస్ట్,అనస్తీషియా వైద్యులను నియమించాలని సోమవారం రోజున జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వినతి పత్రాన్ని మండల తాసిల్దార్ శ్రీనివాసులు కి అందజేశారు. ఈ విషయంపై స్పందించిన తహసిల్దార్ తక్షణమే వైద్యులను నియమించేందుకు తాను సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి గైనకాలజిస్ట్ ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు సోమిశెట్టి మల్లికార్జున,గద్వాల కృష్ణమాచారి, రామకృష్ణ, జడ్డా వెంకటేష్, వేముల శ్రీను, గణేష్ ,మల్లికార్జున,, గోదా ఆనంద్, జింకల ఆంజనేయులు , తదితర బిజెపి,కార్యకర్తలు పాల్గొన్నారు. రైతులకు తక్షణమే ఎరువులు సరఫరా చేయాలి

## రైతులకు తక్షణమే ఎరువులు సరఫరా చేయాలి

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**శంఖవరం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం తక్షణమే రైతులకు ఎరువులు కొరత లేకుండా సరఫరా చేసే బాధ్యత ప్రభుత్వం పై ఉందని అధికారులు ఎరువులు కొరతలేదని యూరియా అందుబాటులో ఉందని ప్రచారం చేసి క్షేత్రస్థాయిలో యూరియా దొరకక రైతుల తీవ్ర అవస్థలు పడుతున్నారని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆరోపించారు. కిర్లంపూడి లో మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసంలో శంఖవరం మండలం కత్తిపూడి వైసీపీ నాయకులు అడపా సోమేష్ ఆధ్వర్యంలో కత్తిపూడి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబును కలిశారు. గిరిబాబు మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. నియోజకవర్గంలో వైసీపీ పార్టీకి ఎక్కడ ఆదరణ తగ్గలేదని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలు మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సప్పా రాంబాబు, కీర్తి విజయ్, కీర్తి వెంకన్న, ప్రగడా చిన్ని, గౌతు కృష్ణ, ఎర్రం శెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు .

## సాహితీ కిరీటి పురస్కారానికి ఎంపికైన సాహితీవేత్త గొట్టిముక్కుల నాసరయ్య





**త్రిపురాంతకం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలానికి చెందిన స్థానిక కవి, ప్రముఖ రచయిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గొట్టిముక్కుల నాసరయ్య తెలుగు భాష, తెలుగు సంస్కృతి, వైభవం, సాహిత్యం, కళలు పరిరక్షణ కోసం శ్రీశ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక, సామాజికసేవా కార్యక్రమాలతో సాహితీ ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాసరయ్య అక్షర సేవలను, సాహిత్య, సాంస్కృతిక తపనను, సృజనాత్మక ప్రతిభను గుర్తించి, తెలుగు సాహిత్యానికి చేస్తున్న అమూల్యమైన కృషికిగాను గొట్టిముక్కుల నాసరయ్యను సాహితీ కిరీటి పురస్కారం 2025 గాను ఎంపిక చేశామని సోమవారం ఆహ్వాన పత్రం అందజేశారు. సెప్టెంబర్ 28 వ తేదీన బిర్లా ఆడిటోరియం హైదరాబాద్ నందు ప్రముఖుల చేతుల మీదగా అందుకోనున్నారు. ఈ సందర్భంగా సాహితీవేత్త నాసరయ్య మాట్లాడుతూ తమను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీశ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్ కత్తిమండ ప్రతాప్ కి, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం మరియు జాతీయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గోకవరం మండలంలో విద్యార్థులకు ఫైలేరియా వైద్యపరీక్షలు

ప్రజల్లో ఆరోగ్య జాగృతి కల్పించాలన్న లక్ష్యంతో వైద్య విభాగం ప్రయత్నాలు



**గోకవరం, సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం 3- సచివాలయం పరిధిలోని ఠాన సెంటర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజు లింఫాటిక్ ఫైలేరియాసిస్ నిర్మూలన కార్యక్రమం భాగంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. జి.కొత్తపల్లి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ నిఖిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. మొత్తం 10 మందికి ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నిఖిత మాట్లాడుతూ, "ఫైలేరియా వ్యాధి వ్యాప్తిని అరికట్టడమే మా ప్రధాన లక్ష్యం. దీనిని గుర్తించడానికి భాగంగా గోకవరం పరిధిలోని మరొక విద్యాసంస్థ 'రాజా ప్రైవేట్ స్కూల్'లో కూడా వైద్యపరీక్షలు చేపట్టనున్నాం" అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దివ్యనాగశ్రీ సమన్వయంతో పాటు, వైద్య సిబ్బంది, ఎమ్ఎల్హెచ్పీలు అరుణ, రమ్య, మోనిక, అనూష, ఏఎన్ఎంలు అమ్మాయి, నాగరత్నం, హెల్త్అసిస్టెంట్లు రమణ, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు కుమారి, శ్రీదేవి, దేవి చురుకుగా పాల్గొన్నారు. ప్రజల్లో ఆరోగ్య జాగృతి పెంచేందుకు, వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించడం అవసరమని వైద్య సిబ్బంది అభిప్రాయపడ్డారు.

## యూరియా పంపిణీ.



**సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు జిమాడుగుల గ్రామంలో మండలానికి సంబంధించిన రైతులకు యూరియాను ప్రభుత్వ రేటుకి జి.మాడుగుల మండల పరిషత్ అధ్యక్షులు అప్పలరాజు, మండల టిడిపిపార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు, మండల పి.ఎ.సి.ఎస్ చైర్మన్ తల్లె త్రిమూర్తులు, ఎంపీటీసీలు ,సర్పంచులు, వ్యవసాయ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పంపిణీ చేశారు. యూరియా పంపిణీలో ఎటువంటి గొడవలు రాకుండా స్థానిక పోలీస్ లు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంబాబు, సి ఐ శ్రీనివాస్ రావు,రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీసా కమిటీ ఫోరం అధ్యక్షులు రామకృష్ణ వైఖరి పై సర్పంచులు నిరసన,



**జి.మాడుగుల సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మండల పీసా కమిటీ ఫోరం అధ్యక్షులు రామకృష్ణ పై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ మేరకు సమావేశం నిర్వహించి పీసా ఫోరం అధ్యక్షుడు ఏక ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఈ పద్ధతిని మార్చుకోవాలని సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలను,ఆకస్మికతనికి తనకి నిర్వహించడం, అంగన్వాడి కేంద్రం తనకి చేసి వారిని భయభ్రాంతులకు గురి చేయడం వంటి కార్యక్రమాలను మానుకోవాలని ఆయన సూచించారు. తనపై వచ్చిన ఆరోపణలు తప్పని పీసా కమిటీ ఫోరం అధ్యక్షులు రామకృష్ణ ఖండించారు. దీనిపై సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పీసా కమిటీ ఫోరం అధ్యక్షులు రామకృష్ణ తో తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోంబోరి అప్పలరాజు, టీడీపీ నాయకులు, చిట్టిబాబు, మాజీ ఎంపీపీ మాత్యారస వెంకట గంగరాజు, రామరాజు, మాత్యరాజు, పలు పంచాయతీల సర్పంచ్ లు, పలు క్లస్టర్ ల పీసా కమిటీ ఉపాధ్యకులు పాల్గొన్నారు.

## రాజేంద్రపాలెంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



రాజేంద్రపాలెం సర్పంచ్ డేటా సింహాచలం

**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** రేషన్ లబ్ధిదారులందరికీ సక్రమంగా సరుకులు అందాలని సంకల్పంతోనే క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని రాజేంద్రపాలం సర్పంచ్ ఏటా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రపాలెం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర కూటమీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్డుల ద్వారా ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా లబ్ధిదారులకు సక్రమంగా సరుకులు అందుతాయని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంబటినుకాలమ్మ, రెవిన్యూ అధికారి సత్యనారాయణ, జనసేన పార్టీ గౌరవ అధ్యక్షుడు సాగిన బుచ్చిబాబు గ్రామస్తులు కాకర చెన్నారావు కన్యం నూకరాజు పాటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలోనే రహదారులకు మరమ్మత్తులు



**రహదారులు పరిశీలిస్తున్న గుడిసె కృష్ణమ్మ సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే రహదారులకు మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసి ఆదికృష్ణమ్మ అన్నారు.సోమవారం కొత్త ఓల్డ్ బ్రిడ్జి మీడిల్లో ఉన్న రహదారిపై వర్షపు నీరు నిలిచి ఉండడంతో ఆమె పరిశీలించారు.అక్కడ ఉన్న సంఘటనను చూసి సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి విషయం తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ రహదారి మరమ్మత్తులకు శాంక్షన్ అయిందని వర్షం నిలిచిన తక్షణమే మరమ్మతులు పనులు పూర్తి చేస్తామని సమాధానం ఇచ్చినట్లు ఆమె మీడియాకు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో రహదారులు అద్వాన్నంగా మారాయని, సంక్షేమము పేరుతో రాష్ట్రంలో మోయలేనన్ని అప్పులు మోపారని జగన్ తీరుపట్ల ఆగ్రహ వ్యక్తం చేశారు. వైసిపి పాలనలో రెడ్లు దోచుకున్న వారికి దోచుకున్నంత సంపదలను పోగు చేసుకున్నారని విమర్శించారు. వైసిపి పార్టీ రెడ్ల పార్టీగా ప్రజల్లో నాటుకు పోయిందని,టీడీపీ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీగా అవతరించి ఉందన్నారు. ఏదేమైనప్పటికీ రాష్ట్రమంతటా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాంభి నాయుడు,మాజీ ఎంపీపీ మురళి,మల్లయ్య బంగారు బాబు స్థానిక నాయకులు విజయ్,పెద్ద చిట్టి,చిన్న చిట్టి మరియు దేవినగర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 16-09-2025

# ప్రభుత్వ పాఠశాలలకు అకడమిక్ కేలండర్ లు పంపిణీ



యంఈఓ ఆంజనేయులు

**యర్రగొండపాలెం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందించిన అకడమిక్ క్యాలెండర్లను మండల విద్యా శాఖ కార్యాలయ ఆవరణలో యంఈఓ పెద్దిటి ఆంజనేయులు సోమవారం ఆవిష్కరించి,ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యంఈఓ మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో కూడా తప్పనిసరిగా క్యాలెండర్ ప్రదర్శించాలని తెలిపారు.క్యాలెండర్ ప్రకారం విద్యార్థులకు పాఠాలు,పాఠ్యేతర అంశాలు,వ్యాయామ విద్య,పరీక్షలు,కాంప్లెక్స్ సమావేశాలు,తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలనీ తెలిపారు.ప్రతీ పాఠశాలకు క్యాలెండర్ చక్కని మార్గదర్శకమనీ,దానిని ఉపయోగించుకోవాలనీ తెలిపారు.అలాగే కాంప్లెక్స్ నుండి పాఠశాలలకు ప్రస్తుతం 3-5 తరగతులకు టరల్,1-2 తరగతులకు ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్ పంపిణీ జరుగుతుందని అన్నారు.ప్రతీ ఉపాధ్యాయుడు తప్పనిసరిగా మెటీరియల్ ఉపయోగించి బోధించాలని తెలిపారు.శానిటరీ మెటీరియల్స్ చీపుర్లు,బ్రష్ లు,బకెట్ లు,స్ప్రే బాటిల్స్ క్లస్టర్ పాఠశాలల ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.పరిశుభ్రతలో మండలం మొదటిస్థానంలో ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖాసీం,నరసింహారావు, శ్రీకాంత్,ఉపాధ్యాయులు శ్రీకాంత్, సిఆర్ యంటీలు మూర్తి,దుర్గారావు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గంగవరం మండలంలో భయానక

# రోడ్డు ప్రమాదం ట్రాక్టర్ రెండుగా చీలిక





**రంపచోడవరంనియోజకవర్గం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండల పరిధిలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, సోనాలిక కంపెనీకి చెందిన ట్రాక్టర్ యూ-టర్న్ తీసుకుంటుండగా, వేగంగా దూసుకొచ్చిన మారుతి సుజుకి కారు ట్రాక్టర్‌ను గట్టిగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు ట్రాక్టర్ మధ్య భాగంలోనే రెండుగా విరిగిపోయి రహదారిపై చెల్లాచెదురైంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న వ్యక్తి అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాద సమయంలో అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. తక్షణమే స్థానికులు గాయపడిన వ్యక్తిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒకింత భయాందోళన నెలకొంది.

# శ్రీశైలం దేవస్థానం లోసాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలందేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా,కె.సౌందర్య మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్య కళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మూషికవాహన, శ్రీ విఘ్నరాజం భజే, శివాష్టకం, లింగాష్టకం, భో... శంభో శివ తాండవ స్తోత్రం తదితర గీతాలకు మాధురి లాస్యభారతి, స్నిగ్ధకావణి, షద్మక్, సహస్ర, దార్మిక యమున, సిరి, సింధు శైలజ కాత్యాయని, కీర్తన, గాయత్రి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాల్నిపరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతున్నటువంటి విద్యార్థినికి

# జనసేన పార్టీ ఆర్థిక సహాయం



**దేవనకొండ సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన బైని పరశు రాముడి కూతురు బైని పూజిత కు జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గపు ఇన్చార్జి తెర్నేకల్లు వెంకప్ప గారు అగ్రికల్చర్ బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్నటువంటి పూజితకు సంవత్సరానికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఇదేవిధంగా పూజతకు అగ్రికల్చర్ బీఎస్సీ చదువు పూర్తి పూర్తి అయ్యేంతవరకు ప్రతి సంవత్సరము ఇదేవిధంగా 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామని తెలియజేయడం జరిగినది. భవిష్యత్తులో పేద విద్యార్థిని విద్యార్థులు మంచిగా ఎదగాలని వారి చదువు కోసం ఇలాంటి ఆర్థిక సహాయం చేస్తున్నట్లు వారు తెలియజేశారు. కార్యక్రమాన్ని దేవనకొండ జనసేన నాయకులు, వీర మహిళ చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవనకొండ జనసేన నాయకులు ఏ ఉచ్చురప్ప, రామంజి, జగదీష ,బాలు గోవిందు, వీర మహిళ సరోజ చంటి , రంగస్వామి, బొడ్డు నాగరాజు, ఈశ్వర్ ,సతీష్ ,డీజే రంగస్వామి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

ప్రభుత్వ విప్ కు వినతిపత్రం అందజేసిన సిఐటియు నాయకులు....





**భువనగిరి సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హెూటల్ వివేరా లో సిఐటియు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా పాత పద్ధతిలో ప్రాజెక్టులలో పనిచేసే జీవో 45 ద్వారా ప్రస్తుతం వేతనాలు కేవలం 10 వేల లోపు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి వెళ్లాలని కోరారు. రాత్రి వేళలో విధులు నిర్వహిస్తూ భువనగిరి మండలంలోని అనాజిపురం, బొమ్మలరామారం లోని పాముకాటుకు గురై మరణ అంచుదాక వెళ్లి వచ్చిన పరిస్థితులు ఉన్నాయని గుర్తు చేశారు. మిషన్ భగీరథ పథకం లో పనిచేస్తున్న కార్మికులకు టార్చ్ లైట్, హెల్మెట్ సౌకర్యం కల్పిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు 20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించేలా చూడాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఆయన సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు, సంపత్ కుమార్, కుమారస్వామి, పంపర ఉపేందర్, కృష్ణ, నాయకులు అశోక్, ఎం జంగయ్య, వి జంగయ్య, కే మైసయ్య, శ్రీకాంత్, ఎం లింగస్వామి, రాములు, సిహెచ్ మహేష్, సంతోష్, రాజు, తదితరులు పాల్గొన్నారు....

# చదువుకున్న నిరుద్యోగ యువతకు స్వర్ణావకాశం

అంబుజా ఫౌండేషన్ %–ాజుణ×% ద్వారా ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**రంపచోడవరం, సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం

చదువుకున్న నిరుద్యోగ యువతకు అంబుజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో %ాజుణ×% (స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్స్టిట్యూట్) ద్వారా ఉచిత శిక్షణా కార్యక్రమాలు రంపచోడవరం లో ఆరు నెలల నుండి ప్రారంభించబడ్డాయి. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో మూడు విభాగాలలో నైపుణ్య శిక్షణ అందించనున్నారు.

శిక్షణా కోర్సులు:

1. సివింగ్ మెషిన్ ఆపరేటర్ (%ామీా) -% (టైలరింగ్ కోర్సు) %-% 3 నెలలు



2. బిజినెస్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ (%దీూా) -% 3 నెలలు
3. రీఫ్రిజిరేషన్ %d% ఎయిర్ కండిషనింగ్ (%=డూజ) -% 3 నెలలు

ఈ శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు అంబుజా ఫౌండేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని నిర్వాహకులు తెలిపారు.

అర్హతలు:

వయస్సు: 18 %-% 30 సంవత్సరాల మధ్య ఉండాలి

ఆధార్ కార్డు జిరాక్స్ %-% 3 కాపీలు

విద్యార్హత సర్టిఫికేట్లు %-% 3 కాపీలు

పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు %-% 3 కాపీలు

ఈ శిక్షణలో చేరడానికి ఆసక్తి కలిగిన యువత తక్షణమే సంప్రదించాలని అధికారులు కోరుతున్నారు.

శిక్షణా కేంద్రం: అంబుజా ఫౌండేషన్ (%ాజుణ×%) నైపుణ్య అభివృద్ధి కేంద్రం

భాను సప్తై కళ్యాణ మండపం వద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో

రంపచోడవరం, అల్లూరి సీతారామరాజు జిల్లా %- 533288

మరిన్ని వివరాలకు: ?? 9000273382 (ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు)

శిక్షణలో ముఖ్యులు: సురేఖ (టైలరింగ్ టీచర్)వీరనాగబాబు (మొబైలిజైర్)

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతులు పడుతున్న సమస్యలపై తూర్పుగోదావరి

# జిల్లా కాంగ్రెస్ పార్టీ, జిల్లా కిసాన్ విభాగం ఆధ్వర్యంలో ధర్నా



జిల్లా రెవెన్యూ ఆఫీసర్ వారికి... వినతి పత్రం

**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ సంవత్సరం మూడు నెలల క్రితం తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలతో ఓటమి ప్రభుత్వం ఏర్పడిందని ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం క్రింద ఇస్తామని వాగ్దానం చేశారని అది పూర్తిగా 20, 000/- రూపాయలు ఇవ్వకుండా ఇప్పటివరకు కాలం గడిపారని వెంటనే 20,000/- రూపాయలు రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రదేష్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూదర్ మాట్లాడుతూ రైతులకు కల్లబొల్లి కబుర్లు చెప్పి కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క పథకాన్ని పూర్తిగా అమలు చేయకుండా అరకొర అమలు చేస్తుందని దీనిని ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కాకర్ల హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు యూరియా సరిగా కావలసినంత అందకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని పంట కోల్పోయే ప్రమాదం ఉందని దీనిని కూటమి ప్రభుత్వం గుర్తుపెట్టుకుని మీరు కూడా కేంద్ర ప్రభుత్వంలోని ఎన్డీఏలో ప్రభుత్వంలో భాగస్వామ్యులు కనుక కేంద్రంలోని ఎన్ డి ఏ ప్రభుత్వంలోని పెద్దలతో మాట్లాడి సరిపడా యూరియాని రాష్ట్రానికి రప్పించి ఏ ఒక్క రైతు కూడా పంట నష్టపోకుండా సరిపడా యూరియాని రైతులకు వెంటనే అందచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం కాంగ్రెస్ కోఆర్డినేటర్ భద్రం దొర, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, అనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బులిరెడ్డి, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ డాక్టర్ వడియారు శ్రీనివాస్, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు జేటి రామారావు, నిడదవోలు పట్టణ అధ్యక్షురాలు దారపు రెడ్డి సుజాత, రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, నగర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పట్నాల శ్రీనివాస్, సిటీ బ్లాక్ వన్ ప్రెసిడెంట్ బర్రె సుబ్రహ్మణ్యం, ఎస్సీ కమిటీ బత్తిన చంద్రరావు, పిసిసి స్టేట్ సెక్రటరీ గరగ శ్రీధర్, రాజమండ్రి రూరల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వీరభద్రరావు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ సభ్యులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు,

# పోలవరం నిర్వాసితుల సమస్యలపై ఢిల్లీ లో

# సిపిఎం భేటీ త్వరలో ఉన్నత స్థాయి కమిటీ పర్యటనకు హామీ

**రంపచోడవరం, సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పోలవరం ప్రాజెక్ట్ కారణంగా నిర్వాసితులుగా మారిన వేలాది మంది గిరిజనులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు సిపిఎం బృందం ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సిపిఎం రాజ్యసభ పార్లమెంట్ పక్ష నాయకుడు జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ, "పోలవరం కారణంగా అనేక గ్రామాలు ముంపు బారిన పడ్డాయి. ప్రజలు తమ ఇళ్లను, పొలాలను కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పునరావాస కాలనీల్లో ప్రాథమిక సదుపాయాలు లేకపోవడం వల్ల జీవనోపాధి కష్టసాధ్యమైంది. ఈ సమస్యలన్నిటినీ కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని" డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "నిర్వాసితులకు ఇళ్ళు, సాగు భూములు, తాగునీరు, రోడ్లు, విద్య, వైద్య సదుపాయాలు వంటి హక్కులను ప్రభుత్వం హామీ ఇచ్చినా, వాటి అమలు చాలా మందకొడిగా జరుగుతోంది. ఈ నిర్లక్ష్యం వల్ల ప్రజల జీవితం దయనీయ స్థితికి చేరుకుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం,





పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే. సురేంద్ర, పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన్న కిరణ్, ధర్ముల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతినిధి బృందం వివరాలను విన్న కేంద్ర జలశక్తి మంత్రి, "పోలవరం నిర్వాసిత గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తాము. ఈ కమిటీ త్వరలోనే ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేస్తుంది. అనంతరం తగిన చర్యలు తీసుకునేందుకు నివేదిక సమర్పిస్తుంది" అని హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై కేంద్రం స్పందించడమే కాకుండా, ప్రత్యక్ష పర్యటనకు ఉన్నత స్థాయి కమిటీని పంపుతామని హామీ ఇవ్వడం స్థానిక ప్రజల్లో ఆశలు నింపుతోంది. అయితే ఈ హామీలు ఎంత త్వరగా కార్యరూపం దాల్చుతాయో చూడాలి.

# శ్రీశైల దేవస్థానంలోలోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు



**శ్రీశైలం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలోక కళ్యాణార్థం పంచమఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘఠంమ ఠఃలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిఠం, రుద్రాక్షమిఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు.. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు వంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతిలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది. అని ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు

# విద్యార్థులందరూ ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి




**యర్రగొండపాలెం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం గౌతమీ డిగ్రీ కళాశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వి. ఆంజనేయులు గారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి అని ఆర్థిక ప్రణాళికను కూడా రూపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అశోక్ కుమార్. వి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మీయొక్క వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియచేయకూడదని తెలియజేశారు.ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం అయినది.అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ విద్యాలక్ష్మి పోర్టల్ మరియు ఉద్గం పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ మార్క్ గారు మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా %ామీద్, ావీజీజీద్% మీ యొక్క తల్లిదండ్రులకు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా మరో ట్రైనర్ దేవిడ్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. చివరిగా కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్ గారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మా కళాశాల లో నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉన్నదని మా విద్యార్థులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో చెప్పినటువంటి అన్ని విషయాలను భవిష్యత్తులో అనుసరించి పొదుపు పట్ల మంచి అవగాహన కలిగి ఉంటారని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రామకృష్ణ గారు మాట్లాడుతూ అందరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని చెప్పారు ,కళాశాల యొక్క అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

అఖండ భూమి

మంగళవారం 16-09-2025

# అయేషా మీరా హత్య కేసులో తల్లిదండ్రుల ఆవేదన ..

భారత్ లో ప్రజా విశ్వాసం కోల్పోతున్న సి. బి ఐ..

సమర్థవంతమైన నేర పరిశోధన సంస్థ కోసం

ప్రజలు ఎదురు చూపులు ..

నాడు అయేషా మీరా ! నేడు సుగాలి ప్రీతి

మరెందరో అబలాలు .

మేడా శ్రీనివాస్, ఆవేదన,



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** స్వయం ప్రతిపత్తి గల నేర పరిశోధన వ్యవస్థలు కావాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి ) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు . ప్రస్తుత ఎన్ టి ఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మహిళల వసతి గృహంలో నేటికి 18 సంవత్సరాల క్రితం అత్యంత పాసవికంగా హత్యకు గురైన ఘటనలో నేటికి న్యాయం జరగలేదని మృతురాలి తల్లిదండ్రులు ఘోర విచారంలో వున్నారు . ఎంతో బంగారు భవిష్యత్ గల ఆ బి-ఫార్మసి విద్యార్థి హత్య మన పాలకులకు, ప్రభుత్వాలకు అక్కరలేక పోయింది. నేటికి 18 ఏళ్లు కావొస్తున్నా ఆ తల్లిదండ్రులు ఘోష వినే సమయం , ఓపికా సైతం మన పాలకులకు అవసరం లేకపోయింది. ఆయాషా మీరా కేసును కేవలం రాజకీయాలకు మాత్రమే వాడుకున్న రాజకీయ ప్రబుద్దులు నాటి ఉమ్మడి రాష్ట్రం నుండి విభజిత ఆంధ్రప్రదేశ్ వరకు కాలయాపన చేస్తూనే ఉన్నారు . ఆయాషా మీరాకు జరిగిన అన్యాయం పట్ల విద్యార్ధి లోకం కూడా సరైన రీతిలో స్పందించ లేక పోయింది . అందుకు కారణాలు కూడా లేక పోలేదు కొంతమంది సినిమా వాళ్ళు, కుల, మత ఉన్మాదుల స్వార్ధ ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ పై విషం చిమ్మటమే అందుకు గల కారణం అని ఆయన పేర్కొన్నారు . భారత్ లో న్యాయం అంగడి సరుకులో ఒక వస్తువు వలే మారిపోయింది . న్యాయస్థానాలు సైతం కాలయాపన తీర్పుల కారణంగా బాధితుల విసిగి పోతున్నారు . న్యాయం ఖరీదైనదిగా మారటం కారణంగా బాధితులు అత్యున్నత న్యాయస్థానాల గడపకు చేరుకోలేకపోతున్నారు . ఉచిత సహాయ న్యాయ కేంద్రాలు ఉన్నప్పటికి ఫీజు లేని సేవలు అందించటానికి అంతగా ఆశక్తి చూపలేకపోతున్నారు . న్యాయ సహాయంలో ఒక తరహా సీరియస్ ను కనపరచ లేక పోతున్నారు . ఇక సి.బి.ఐ. పనితీరు విషయంకు వస్తే ఆ సంస్థ యొక్క నేర పరిశోదన లో వందలు , వేల దస్త్రాలను ప్రత్యేక న్యాయస్తానాలకు సి. బి. ఐ. సమర్పిస్తుంది . అలాంటి బారి దస్త్రాలు దాఖలు చేసిన కేసుల్లో కూడా న్యాయస్థానాల్లో కేసులు వీగిపోతున్నాయి . నేర పరిశోదనలో లోపాలు ఉన్నాయా ! లేక న్యాయస్థానాలు చెప్పే తీర్పులలో లోపం వుందా అనే అంశంపై అత్యధిక భారతీయులు నిత్యం అంతర్మదనం చెందుతున్నారు . కొట్టి వేయబడిన కేసులకు విలువైన పాలనా సమయం, పాలనా పరమైన ఖర్చు , ముద్దాయిలు , బాధితుల సమయం వెలకట్టలేనిది కాదంటారా ! నేటి వరకు సి. బి. ఐ చేపట్టిన కేసుల్లో సత్వర న్యాయం పొందిన భాదితులు మన దేశంలో ఉన్నారా ! 27 తేది డిసెంబర్ 2007 లో ఆయాషా మీరా హత్యకు గురి కాగా ఆగస్టు 2008 సత్యంబాబు అనే అనుమానితుడును పోలీస్ లు అరెస్ట్ చేసారు . విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు సత్యంబాబుకు జీవితఖైదు విధించారు . 2017 మార్చి 31 న హై కోర్టు సత్యంబాబును నిర్దోషిగా విడుదల చేసింది . అయేషా మీరా తల్లిదండ్రులు హై కోర్టును ఆశ్రయించగా కేసు ధర్యాప్తును సి. బి. ఐ.కి బదిలి చేసారు . 2018 లో పునః దర్యాప్తు చేపట్టి 6 సంవత్సరాల 6 నెలల అనంతరం మన అత్యున్నత సి బి ఐ సంస్థ హై కోర్టులో దర్యాప్తు నివేదికను దాఖలు చేసింది . మృతురాలు తల్లిదండ్రులకు నివేదిక ప్రతులను ఇవ్వటానికి నిరకరించారు . ఈ అధికార దుర్వినియోగంపై తల్లిదండ్రులు హై కోర్టును ఆశ్రయించగా దిగువస్థాయి కోర్టులో తేల్చుకోమని సూచించిన మీదట విజయవాడ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసినా నేటి వరకు తల్లిదండ్రులకు ఏ విధమైన ఊరట లభించలేదని ఆయన మనస్థాపం చెందారు . ఇంత పెద్ద స్థాయిలో సి బి ఐ అధికార దుర్వినియోగ విధులు సాగుతున్న క్రమంలో మృతురాలి తల్లిదండ్రులు కు నేడు సి బి ఐ కార్యాలయం నుండి నోటీసులు జారి చేసారు . ఏ నమ్మకంతో బాధిత తల్లిదండ్రులకు సి బి ఐ నోటీసులు జారిచేసింది. ఆ సంస్థపై ఏ విధమైన విశ్వాసం ఉంటుంది . మన ప్రభుత్వాలు ఒక మెడికల్ విద్యార్థి హత్య చేదించటంలో ఇప్పటికి 18 ఏళ్లు కావొచ్చినా ఫలితం శున్యం . భారతదేశంలో స్వయం ప్రతిపత్తి గల సమర్థవంతమైన నేర పరిశోధన సంస్థ అవసరం ఎంతైనా వుంది . రాజకీయ పాలకులకు కీలుబొమ్మగా ఉన్నటువంటి ప్రస్తుత నేర పరిశోదన సంస్థల కారణంగా సామాజిక భద్రతకు , దేశ భద్రతకు పెను ప్రమాదం పొంచి వుందని ప్రజలు గుర్తించాలి . చట్టం నిర్బందిస్తుంది . న్యాయం వదిలేస్తుంది లోపం ఎక్కడుందో మన పాలకులు గ్రహించలేక పోతున్నారా ! దురదృష్టం ఏమిటంటే మన పాలకుల్లో అత్యధికులు నేరారోపణలు గలవారు కావటం విశేషం . ఒక న్యాయం పొందటానికి మృతురాలు తల్లిదండ్రులు 18 ఏళ్లు పై భడి ఎదురు చూపులు చూడటం భారతదేశ సార్వభౌమది కారానికి మాయని మచ్చగా వుంటుందని బావించాలేని కుళ్ళిన పాలకులు మధ్య ప్రజలు బ్రతకాల్సి వస్తుందని ఆయన తెలిపారు .ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి , దుద్దే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , ఎమ్ డి హుస్సేన్ , వల్లి శ్రీనివాసరావు , చల్లా సాంబశివరావు, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , పసుపులేటి వీర్రాజు , మాసా కుశలయ్య , మాసా రాజులమ్మ , చల్లా వంశీ , పసుపులేటి సుశీల, మేకల కిరణ్ కళ్యాణ్, కాకర ప్రసాద్ , యర్రా బాల మురళి కృష్ణ , ఎమ్. యశ్వంత్, అడపా దేవుడు , తదితరులు పాల్గొనియున్నారు ..

# కార్పొరేషన్ ఎన్నికలలో నాలుగోసారి కూడా కూటమిదే విజయం

మెడికల్ కాలేజీల నిధులు ఎటు

మళ్ళించారో జగన్ చెప్పాలి

- కాలేజీల మాటేమో గానీ వైసిపి కార్యాలయాలు

చూస్తే ఓహో అనేలా ఉన్నాయ్

- ప్రైవేటీకరణకు, పిపిపి కి తేడా తెలియని జగన్

- జగన్ ప్రజల మధ్య కంటే జైల్లోనే

ఉండడమే శ్రేయస్కరం

- ప్రతిదానికీ దుష్ప్రచారం, ఫేక్ ప్రచారాలేనా

- సిటీలో శాంతి భద్రతలను అదుపులో పెట్టె

ప్రయత్నం చేస్తున్నాం

- వైసిపి హయాంలో గంజాయి కేసు, రౌడీ షీట్

కేసులు ఎందుకు పెట్టలేదు

- డిసెంబరు నుంచి పుష్కరాల పనులు

ప్రారంభం కానున్నాయి



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలలు నిర్మించడానికి కేంద్రం వాటాగా రూ 975కోట్లు ఇచ్చిందని, దాదాపు రూ.5వేల కోట్లను ప్రభుత్వం అప్పు చేసిందని, అయితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వైద్య కళాశాలల పరిస్థితి ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. అసలు ఆ నిధులు ఎటు మళ్లించారో జగన్ సమాధానం చెప్పాలని అయన డిమాండ్ చేశారు. స్థానిక జె ఎన్ రోడ్డు సితార ఫంక్షన్ హాల్లో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "జగన్" చెప్పినట్టు రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీ చూసి ఆహా అనలేం కానీ, రెండు ప్రవేశ ద్వారాలతో నిర్మించుకున్న వైసిపి కార్యాలయాన్ని మాత్రం ఓహో అణగలమని ఎమ్మెల్యే వాసు ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో 1400కోట్ల రూపాయలతో వైద్య కళాశాలల పనులు చేపట్టగా, అందులో కొన్ని పునాది దశలో మరికొన్ని పిల్లర్స్ దశలో ఉండగా , మరికొన్ని భూసేకరణ దశలోనే ఉన్నాయని ఎమ్మెల్యే వాసు అన్నారు. చేపట్టిన పనుల్లో కాంట్రాక్టర్లకు 670కోట్ల రూపాయలు బకాయి పెట్టారని ఆయన వాపోయారు. మరి కేంద్రం ఇచ్చిన డబ్బులు, అప్పు తెచ్చిన సొమ్ములు ఏమయ్యాయని ఆయన నిలదీశారు. అప్పులు చేసి, రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసింది చాలక దాన్ని సరిదిద్దడానికి కూటమి ప్రభుతం ప్రయతామ్ చేస్తుంటే విమర్శలు చేయడం, దుష్ప్రచారం చేయడం దారుణమని ఆయన అన్నారు. ప్రైవేటీకరణకు పీపీపీకి మధ్య వ్యత్యాసం తెలియని జగన్ ఐదేళ్లు సీఎంగా ఎలా పనిచేశారో అర్ధం కావడం లేదన్నారు. ఇప్పటికే గుజరాత్, రాజస్థాన్, కర్ణాటక తదితర అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో పీపీపీ విధానంలోనే వైద్య కళాశాలలు కొనసాగుతున్నాయని అన్నారు. పీపీపీ మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా మెరిట్ సీట్లను కూటమి ప్రభుత్వం 42 నుంచి 50 శాతానికి పెంచిందని ఆయన గుర్తుచేశారు. జగన్ అధికారంలో ఉండగా ఎందుకు పెంచలేదో వైకాపా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. జగన్ మాపై బురద చల్లేసి కడుక్కోమంటున్నారని ఎమ్మెల్యే వాసు వాపోయారు. తాము అధికారంలోకి వచ్చాక టెండర్లలో పాల్గొన్నవాళ్ళ టెండర్లు రద్దు చేస్తామంటూ, మెడికల్ కాలేజీల కాంట్రాక్టర్లను ఫ్యాక్షన్ తరహాలో జగన్ బెదిరిస్తున్నారని ఇందుకు సంబంధించిన క్లిప్పింగ్ ప్రదర్శించారు. ఇవన్నీ చూస్తుంటే, అసలు ప్రజాస్వామ్యంలో ప్రజల మధ్య జగన్ ఉండటం శ్రేయస్కరం కాదని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఆయన జైలులో ఉండటమే మంచిదని ఎమ్మెల్యే వాసు వ్యాఖ్యానించారు . జగన్ తరహాలోనే ఆయన శిష్యులు కూడా ఫేక్ మాటలు మాట్లాడుతున్నారని, రోజురోజుకీ దిగజారిపోతున్నారని పరోక్షంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ ని ప్రస్తావిస్తూ, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. పోలీసులపై కొందరు యువకులు తప్పతాగి దాడి చేసిన సంఘటనను ఎమ్మెల్యే వాసు ప్రస్తావిస్తూ, ఇది తన నియోజక వర్గ పరిధిలో జరగకపోయినప్పటికే రాజమహేంద్రవరం పౌరుడిగా స్పందించాల్సి వస్తోందన్నారు. గడిచిన వైసిపి ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 11పిడి యాక్ట్ కింద కేసులు నమోదైతే, కూటమి ప్రభుత్వం వచ్చిన 14నెలల కాలంలో 5కేసులు పెట్టారని, గంజాయి కేసులు గత ఐదేళ్లలో 223కడితే, కూటమి వచ్చాక 81కేసులు కట్టారని, అలాగే గతంలో 114రౌడీ షీట్లు తెరిస్తే, కూటమి వచ్చాక 96కట్టారని ఆయన వివరించారు. నగరంలో శాంతి భద్రతలను కాపాడాలని చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నామని, పూర్తిగా నేరాలు అరికడతామంటూ గొప్పలు చెప్పడం లేదని ఆయన అన్నారు. పలు ప్రశ్నలకు ఎమ్మెల్యే వాసు సమాధానం ఇస్తూ, డిసెంబర్ నుంచి 2027 గోదావరి పుష్కరాల పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. మొత్తం 1500 కోట్ల రూపాయల అంచనాలు రూపొందించారని ఆయన తెలిపారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి చూసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. రాజమండ్రి కార్పొరేషన్ కు ఎన్నికలు జరగబోతున్నాయని, నాలుగోసారి కూటమి విజయం సాధించబోతుందని వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలోఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వై శ్రీనివాస్, వర్రే శ్రీనివాసరావు, నక్కా చిట్టిబాబు, రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకీ రామయ్య, బుడ్డిగ రవి, కంటిపూడి రాజేంద్రప్రసాద్, కంటిపూడి శ్రీను, కొల్లి బుజ్జి, మొకమాటి సత్యనారాయణ, చాపల చిన్న రాజు, బండారు శ్రీను, రాజేష్ కన్నా, అక్కిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో హఠాన్మరణం చెందిన అధ్యాపకుడు డా.రమేష్ కు ఘన నివాళి







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** గత శనివారం గుండెపోటుతో హఠాన్మరణం చెందిన సౌత్ క్యాంపస్ హిస్టరీ విభాగం అధ్యాపకులు డా.రమేష్ కు సౌత్ క్యాంపస్ లో సంతాప సభ సోమవారం నిర్వహించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ అధ్యాపకుడు రమేష్ మరణం అందరినీ కలచివేసిందని అన్నారు.హిస్టరీ విభాగం ఏర్పడిన దగ్గరై నుండి డిపార్ట్మెంట్ అభివృద్ధి కోసం చాలా కష్టపడ్డ వ్యక్తి రమేష్ సర్ అని అన్నారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉండేవారు అన్నారు. దోమకొండ ఫోర్ట్ లో చరిత్ర విభాగం తో కలిసి చేసిన వర్క్ షాప్ విజయవంతం కోసం చాలా కష్టపడి పని చేశాడని గుర్తు చేశారు. పరిశోధనలో ముందుండేవాడని,విద్యార్థులను పరిశోధనలో ప్రోత్సహించేవాడని అన్నారు. అలాంటి వ్యక్తి ఇంత హఠాత్తుగా మరణించడం బాధాకర అన్నారు. ఆయన కుటుంబాన్ని తగిన విధంగా ఆదుకొనేలా కృషి చేస్తామని అన్నారు. చరిత్ర విభాగం అధ్యక్షులు డా.అంజయ్య బందెల మాట్లాడుతూ చరిత్ర పరిశోధనలో రమేష్ సార్ చాలా ఉన్నతంగా ఎదిగారని,తన విద్యార్థులను అటువైపు చాలా ప్రోత్సహించారని అన్నారు. నిరంతరం విద్యార్థులతో పరిశోధన గురి చి చర్చించేవాడని అన్నారు. మృదు స్వభావి ,అందరితో చాలా మర్యాదగా నడుచుకొనేవారని గుర్తు చేసుకున్నారు. మానసిక వత్తిడి వల్ల ఇలాంటి మరణాలు సంభవిస్తున్నాయి కాబట్టి అందరూ మానసిక వత్తిడిని తట్టుకునేలా తయారుకావాలని అన్నారు. ఆంటీ సమస్యలున్నా చర్చించుకోవాలని పరిష్కరించుకోవాలి కానీ ఆరోగ్యం పడిచేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. చరిత్ర విభాగానికి,సౌత్ క్యాంపస్ కి ఆయన చేసి ఆ సేవలు మరువలేనివి అన్నారు. విద్యార్థులు,అధ్యాపకులు, ప్రధాన క్యాంపస్ డిచ్పలీ నుంచి వచ్చిన అధ్యాపకులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఆయనకు నివాళులు అర్పించారు. ఎవరికీ ఇలాంటి పరిస్థితి రావొద్దని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డా.యాలాద్రి, విమెన్స్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి %ఖజూతీశీ% డా.సరిత పిట్ల, అధ్యాపకులుడా.మోహన్ బాబు,డా.ప్రతిజ్ఞ,డా. సబిత, ఏపీ ఆర్ ఓ డా.సరిత పిట్ల ,డా.%౦%.నారాయణ,డా.నర్సయ్య,డా.రమాదేవి, శ్రీకాంత్ ,దిలీప్, డా.ప్రసన్న కుమారి, డా.తాహిర్,డా.రఘువీర్,డా.అలోక్,డా. ఇంద్రకరణ్,డా. శ్రీకాంత్,డా.శ్రీనివాస్,పోతన్న ,డా.కనకయ్య, డా.కిషన్,డా.సునీల్,డా.ఆఫ్రీన్, శ్రీనివాస్ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నామమాత్రంగా అంగన్వాడి కేంద్రాలు...

కుర్చోబెట్టి జీతాలు ఇస్తున్న ప్రభుత్వం..

నిద్రా వస్తలో అంగన్వాడి బాల బాలికలు.



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ స్థాయి వరకు నామ్ కే వాస్తే అన్న చందంగా అంగన్వాడీ కేంద్రాలు నడుపుతున్న అంగన్వాడి బోధకులకు రాష్ట్ర ప్రభుత్వం కూర్చోబెట్టి వేతనాలు ఇచ్చినట్లు ఉందని బాల బాలికల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు, తమ పిల్లలకు కనీసం ఓనమాలు కూడా నేర్పించ లేకపోవడంతో బాలబాలికల పరిస్థితి ఏమవుతుందోనని ఆందోళనకు గురవుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వం బాలబాలికలకు వివిధ రకాల పోషక పదార్థాలు, గుడ్లు,పాలు, బిస్కెట్లు, అరటి పండ్లు, పుట్నాల పట్టీలు, సరఫరా చేస్తున్నా అవి మాయమైతున్నట్లు సమాచారం, ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడీ కేంద్రాలను నేటి వరకు పర్యవేక్షణ చేయలేకపోవడంతో ఆడింతే ఆట పాడిందే పాటగా వ్యవహారం నడుస్తుందని వాపోతున్నారు, ఈ వ్యవస్థను రాష్ట్రప్రభుత్వం తొలగించివేసి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించే మార్గం చూపించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు, ఒక్కొక్క అంగన్వాడీ కేంద్రంలో ముగ్గురు నలుగురు బాలబాలికలు వస్తుండడంతో వారికి కనీసం విద్యాబోధన ఎలా నేర్చుకోవాలి అనే విషయం కూడా తెలియడం లేదని ఆరోపణలు వస్తున్నాయి, ఇప్పటికైనా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో పాటు ఐసిడిఎస్ అధికారులు పర్యవేక్షణ జరిపించాల్సిన అవసరం చాలా ఉంది

# సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం..

## ఏర్పాట్లను పరిశీలించిన డీజీపీ, అధికారులు



**రంగారెడ్డి సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** సెప్టెంబర్ 17 ను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే.పబ్లిక్ గార్డెన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వేడుకలను ఘనంగా నిర్వహించబోతుంది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు నిర్వహించే రిహార్సల్స్, ఏర్పాట్లను డీజీపీ జితేందర్ పరిశీలించారు. ఆయనతో పాటు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, విద్యుత్ శాఖ ఎండీ ముషారఫ్ అలీ, సమాచార శాఖ కమిషనర్ సీహెచ్ ప్రియాంక, జిల్లా కలెక్టర్ హరిచందన, ప్రోటోకాల్ జాయింట్ సెక్రటరీ శివలింగయ్య, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు ఉన్నారు. కాగా, సెప్టెంబర్ 17న, 1948లో హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనం అయింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 ను ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 లో నిర్ణయించింది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో జరిగే అధికారిక కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. మంత్రులు, ఇతర ప్రముఖులు జిల్లా కేంద్రంలో పాల్గొంటారు. అలాగే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17 ని జాతీయ సమైక్యతా దినోత్సవంగా నిర్వహించింది. మరోవైపు, కేంద్రలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకోవాలని గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..**

ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 82 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ వీణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణులకు గుడ్ న్యూస్.. రెండు, మూడు రోజుల్లో పదవుల జాతర

ప్రజల సమస్యలను తెలుసుకునే వ్యక్తులకే ప్రాధాన్యత....



**రంగారెడ్డి సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ నేతలకు గుడ్ న్యూస్. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న డీసీసీ కమిటీల నియామకంపై కసరత్తు తుది దశకు చేరుకుంది. మరో రెండు మూడు రోజుల్లో జిల్లా కాంగ్రెస్ కమిటీలపై అధికారిక ప్రకటన రానున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఉమ్మడి జిల్లాల ఇన్ చార్జీలు, డీసీసీ అధ్యక్షులతో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వన్ టు వన్ చర్చిస్తున్నారు. ఇప్పటికే జిల్లా కమిటీల విషయంలో పార్టీ నియమించిన ఉమ్డి జిల్లా ఇంచార్జీలు, పార్లమెంట్ ఇంచార్జీలు, అసెంబ్లీ ఇంచార్జీలతో పీసీసీ చీఫ్ సమావేశాలు నిర్వహించారు. నాయకులందరీ ఆమోదంతో ఏఐసీసీ సూచన మేరకు జిల్లా కమిటీలను కూర్పు చేస్తున్నారు. కమిటీల విషయంలో బేదాభిప్రాయాలు రాకుండా మరోసారి ఫైనల్ గా కమిటీల ఎంపికపై మహేశ్ కుమార్ గౌడ్ చర్చిస్తున్నారు. ఈ చర్చల అనంతరం రెండు, మూడు రోజులలో పూర్తిస్థాయి డీసీసీ కమిటీల ప్రకటించేలా కసరత్తు జరుగుతోంది. పది రోజుల క్రితం మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్ పారదర్శకంగా డీసీసీ అధ్యక్షుల ఎంపిక ఉండబోతున్నదని, త్వరలో గ్రామ, మండల, జిల్లా కమిటీలన్నీ పూర్తి చేస్తామని చెప్పారు

# జర్నలిస్టు అక్రమ అరెస్టులను ఖండిస్తూ




సూర్యాపేటలో కదం తొక్కిన అనీ యూనియన్ల జర్నలిస్టులు

**సూర్యాపేట, సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో జరుగుతున్న యూరియా సమస్యపై స్పందిస్తూ ఖమ్మం జిల్లాలో వార్తల కవరేజ్ కోసం వెళ్ళిన జర్నలిస్టు సాంబశివరావును ఉన్నపలంగా పోలీసులు అరెస్టు చేయడం భావ ప్రకటన స్వేచ్ఛ కు భంగం కలిగించడమే. అని భావిస్తూ రాజ్యాంగం జర్నలిస్టులకు కల్పించిన హక్కును హరించి వేయడం సరైనది కాదని సాంబశివరావు అరెస్టును తాము ముక్తకంఠంలో ఖండిస్తున్నామని ఇలాంటి చర్యలు ఎక్కడ జరిగిన ఊరుకునేది లేదని సూర్యాపేట జిల్లా కేంద్రంలో యూనియన్లకు అతీతంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం వాణిజ్య భవన్ సెంటర్లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం జర్నలిస్టుల ఆత్మగౌరవాణి దెబ్బతీయకుండా రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సంఘాల నాయకులు సీనియర్ జర్నలిస్టులు. మిక్కిలినేని శ్రీనివాసరావు, గుండా శ్రీనివాస్ గుప్తా, వజ్జ వీరయ్య యాదవ్,కందుకూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు .

# కనకదుర్గ మాత ఆలయ కమిటీ ఎన్నిక....



**ఆలేరు సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల శ్రీ కనకదుర్గ మాత కమిటీ నూతన అధ్యక్షులుగా బొంకూరి మల్లేష్, కోశాధికారిగా మడిపల్లి రమేష్ లను సభ్యులు సోమవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ కమిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు....

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కేహెచ్ఆర్ ఫౌండేషన్....



**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ యం మండలంలోని మోదుగుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క శ్రీకాంత్ రెడ్డి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల ద్వార శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, శ్రీకాంత్ మాతృమూర్తి అంజమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సోలిపురం తిరుమల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సోలిపురం ఎల్లారెడ్డి, మామిడి అంజిరెడ్డి, సోలిపురం దేవేందర్ రెడ్డి, కావటి మహేష్, మామిడి చెన్నారెడ్డి, నిమ్మల సతీష్, మల్లెపూల మల్లయ్య, ఏనుగు అంజిరెడ్డి, బెజ్జరబోయిన సాయికుమార్, శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పండ్ల పంపిణీ చేసిన నేతలు

మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి....



**ఆలేరు సెప్టెంబర్ 15. (అఖండ భూమి న్యూస్):** అఖిల భారత మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జాతీయ అధ్యక్షురాలు అల్కాలాంబ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ల సూచనల మేరకు సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ లో రోగులకు పండ్లు, బ్రెడ్, ఉలన్ దుప్పట్లను మహిళ కాంగ్రెస్ నేతలు పంపిణీ చేశారు. అనంతరం హాస్పిటల్ డాక్టర్లను, ఏఎన్ఎం లను, ఆశ వర్కర్లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజల మధ్యలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి లు మాట్లాడుతూ గతంలో మహిళల కోసం రజియా సుల్తానా, రుద్రమదేవి, సరోజినీ నాయుడు, ఇందిరాగాంధీ లాంటి ఎందరో మహిళలు, మహిళల అభివృద్ధి కోసం పోరాటాలు చేశారని గుర్తు చేశారు. దేశం కోసం పోరాడి, ప్రాణ త్యాగాలు సైతం చేసిన ఘనత మహిళా శక్తికి ఉందని అన్నారు. నేటి మహిళలు నారి సెక్యూరిస్ పూర్తిగా తీసుకొని, మహిళ శక్తి చాటాలని పిలుపునిచ్చారు. మహిళలు శక్తివంతంగా పనిచేయాలని 1984 సెప్టెంబర్ 15న బెంగుళూరులో జాతీయ మహాసభ జరిగిందని గుర్తు చేశారు. ఈ సభను స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని తెలిపారు. నాటి నుండి సెప్టెంబర్ 15న మహిళా కాంగ్రెస్ ఒక సంఘంగా ఏర్పడి దేశవ్యాప్తంగా రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ స్థాయిలకు విస్తరించి, మహిళా సమస్యలపై పోరాటాలు చేస్తూ, మహిళ శక్తిని మేల్కొల్పుతూ, ప్రతి సంవత్సరం ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తిని గుర్తించి, మహిళా సాధికారత, రాష్ట్ర భవిష్యత్తుకు మహిళల జీవితాలలో వెలుగులు నింపుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. మహిళా పారిశ్రామి ప్రవేశముగా వ్యాపారంలో రాణించి, తమ ప్రతిభతో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తులో భాగస్వాములను కావాలని మహిళా సంఘాల ఆధ్వర్యంలో, ఇండియన్ ఆయిల్ భాగస్వామ్యంతో మహిళ శక్తి పెట్రోల్ బంకులు, ఆర్టీసీ డ్రైవర్లు, ఓనర్లు, మహిళ క్యాంటీన్ల నిర్వహణ కోసం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయంగా అభివర్ణించారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే శక్తి మహిళా కాంగ్రెస్ నేతలకు ఉందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మహిళా కాంగ్రెస్ శ్రేణులు అలుపు ఎరగని కృషి చేస్తారని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం ఉన్న మహిళ కాంగ్రెస్ శ్రేణులకు పార్టీ అధిష్టానం గుర్తించి, అవకాశం ఇస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పావని, జిల్లా ప్రధాన కార్యదర్శి జి కవిత, జాల వనజా రెడ్డి, యాట జయ, పరంజ్యోతి, మండల అధ్యక్షురాలు గ్యాదపాక దీప, పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, నాయకులు లత, రేణుక, భానుమతి, పి జ్యోతి, సరోజనమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న జరిగే సెమినార్ ను జయప్రదం చేయండి.



సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట, సెప్టెంబర్ 15,(అఖండ బూమి న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 17న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జి.వి. వి. ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సాయుధ పోరాటం- వాస్తవాలు- వక్రీకరణలు అనే అంశంపై జరిగే సెమినార్ ను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన పార్టీ, ప్రజా సంఘాల జిల్లా బాధ్యుల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూనైజాం నవాబ్ నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు చారిత్రాత్మకమైన పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని అన్నారు.225 సంవత్సరాల పాటు హైదరాబాద్ సంస్థనన్ని నిజాం నవాబ్ పరిపాలన చేసినరాని అన్నారు.మీర్ ఉస్మాన్ ఖాన్ పాలనలో హైదరాబాద్ సంస్థనంలోని7 ప్రజలపైవేధింపులు,మహిళలను చిత్ర హింసలకు గురి చేశారాని అన్నారు.నైజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడినరాని అన్నారు.ఉర్దూ భాషాను ప్రజలపై బలవంతంగా రుద్దలానే ప్రయత్నలకు వ్యతిరేకంగా పోరాడినరని అన్నారు.వెట్టిచాకిరీ తో ప్రజలను దోచుకునే వరని అన్నారు.రైతులు పండించిన పంటలను పన్నుల రూపంలో దోచుకునే వారని అన్నారు.భారత సైన్యాలు నిజాం రాజును లొంగదిసుకున్నారని, తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను హిందూ, ముస్లింల పోరాటంగా బీజేపీ చెప్తుందని అన్నారు. చరిత్రను వక్రీకరించి బీజేపీ పబ్బంగడుపుకోవాలని చూస్తుందని అన్నారు.ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజలు గ్రామాల్లో సంఘం ఏర్పాటు చేసుకుని ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగినరాని అన్నారు.రైతుల పంటలకు కజేయాలనే నైజాం నవాబ్ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు విరోచతంగా పోరాడినరాని అన్నారు.దొడ్డి కొమురయ్య అమరత్వంతో హైదరాబాద్ సంస్థణంలో ప్రజలు సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసినరాని అన్నారు.తెలంగాణ రైతంగా సాయుధా పోరాటం 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిందని అన్నారు.4000 మంది ప్రాణాలు కోల్పోయినరాని అన్నారు.3000ల గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. వెట్టిచ్చాకిరికి వ్యతిరేకంగా పోరాడి నరని అన్నారు. వడ్డీ రేట్లు తగ్గించారాని, అడవులపై గిరిజనులకు పూర్తి హక్కులు వచ్చినాయని అన్నారు.రజాకార్ల ఆగడలను అడ్డుకునేందుకు ప్రజలు పోరాటాలలోకి వచ్చారని అన్నారు.తెలంగాణ సాయుదా పోరాటం వలన దేశ వ్యాప్తంగా ఉన్న అనేక సంస్థలను భారత ప్రభుత్వంలో విలీనం చేసినరాని అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మార్గదర్శిగా తెలంగాణ రైతంగా సాయుధ ఉందని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఏనాడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాల్గొనలేదని అన్నారు.కానీ నేడు తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి ప్రజల ఐక్యతను విచ్చిన్నం చేయడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ సిపిఎం జాతీయ నాయకురాలు బృందాకరత్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి హాజరవుతున్నారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జె నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, దండ వెంకటరెడ్డి, మద్దెల జ్యోతి, మేకన బోయిన శేఖర్, నాయకులు షేక్ జహంగీర్, చిన్నపంగా నరసయ్య, ఉప్పుల రమేష్, గుంజ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో మరిన్ని సౌకర్యాలు కల్పించి, సీజనల్ వ్యాధులను నివారించాలి

పి వై ఎల్ డిమాండ్....



**ఆలేరు సెప్టెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుత వర్షాకాలం సీజన్లో విజృంభిస్తున్న విష జ్వరాల నివారణ కోసం ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి, రీజనల్ వ్యాధుల నివారణ కోసం చర్యలు చేపట్టాలని పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బెజాడి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని పి వై ఎల్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం, జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం అయ్యిందని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలి అనేక గ్రామాలలోని దళిత వాడల ప్రజలు తీవ్ర విష జ్వరాలు అయిన డెంగ్యూ, మలేరియా రోగాలతో అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు లేక, ఖాళీగా ఉన్న డాక్టర్లు, వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేయకపోవడంతో, వైద్యం కోసం వచ్చిన ప్రజలకు తీరని నిరాశ మిగిలి, ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొంది, లక్షలాది రూపాయలు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నదని వివరించారు. ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు గుండె, మెదడు, లివర్, కిడ్నీ, ఊపిరితిత్తుల లాంటి అనేక వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో సరైన వైద్యం అందక, ప్రజలు సైతం ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే, వారి ఆసరాను బదులుగా చూసిన ప్రైవేటు వైద్య కేంద్రాలు, రోగ నిర్ధారణ కేంద్రాలు విచ్చలవిడిగా, యదేచ్ఛగా రోగులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు వైద్య కేంద్రాలు, రోగ నిర్ధారణ దోపిడీలను నివారించేందుకు వైద్య అధికారులు, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం రావడంతో విష సర్పాలు సంచరిస్తాయని అన్నారు. పాము కాటు, కుక్క కాటుకు గురైన వారికి తక్షణమే వైద్య సదుపాయం పొందేలా అన్ని రకాల మందులను వైద్య కేంద్రాలలో అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, జిల్లా వైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్స్, ఇతర సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేసి, ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను వంద పడకల హాస్పిటల్ గా ఏర్పాటు చేశారని ప్రభుత్వానికి సూచించారు. సెప్టెంబర్ 25, 26న పైల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు సూర్యపేట జిల్లా కోదాడ పట్టణంలో గల లాల్ బంగ్లాలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎంపిక చేసిన యువతీ, యువకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్ధులు, శికిలం వెంకటేష్, ఆయా కార్యదర్శి వడ్లకొండ నాగరాజు, చీరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు కుండే బీరయ్య, దడిగే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు....

# గ్రేటర్ పరిధిలో ప్రభుత్వ భూముల కబ్జాలు..!

కుంటలు, చెరువులు మాయం...

దొరికినోడికి దోచుకున్నంత లాభం...

**రంగారెడ్డి సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించేందుకు సర్కారు చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా విలువైన గవర్నమెంట్? ల్యాండ్స్?ను సర్వే చేసి జియో ట్యాగ్ చేయాలని..వాటి చుట్టూ ఫెన్సింగ్ (ప్రహరీగోడ) నిర్మించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది

**ఆ మూడు జిల్లాల్లో భారీగా కబ్జాలు...**

రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజ్?గిరి, సంగారెడ్డి వంటి జిల్లాల్లో కబ్జాల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణీకరణ వేగవంతం కావడంతో, ఈ జిల్లాల్లోని భూముల ధరలు ఆకాశాన్నంటాయి. దీంతో అక్రమార్కులు ప్రభుత్వ భూములను లక్ష్యంగా చేసుకొని, వందల ఎకరాలను కబ్జా చేశారు. ప్రభుత్వానికి చెందిన పోరంబోకు, వాగులు, చెరువులు, ఖాళీ స్థలాలు ఇలా ఏది దొరికితే దాన్ని కబ్జా చేసి, ప్లాట్లుగా మార్చి అమ్మేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వం కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోతున్నది. రియల్ ఎస్టేట్ విలువలు గణనీయంగా పెరగడంతో ప్రభుత్వ భూముల కబ్జాలు తీవ్రమయ్యాయి. ఈ జిల్లాల్లో కోట్ల రూపాయల విలువ చేసే వేల ఎకరాల గవర్నమెంట్? ల్యాండ్స్? ఉన్నాయి. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం, అధికారుల అవినీతి వల్ల ఈ భూముల్లో వందల ఎకరాలు ఇప్పటికే కబ్జాకు గురయ్యాయి. నకిలీ పత్రాలు సృష్టించడం, రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయడం, లేదా అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం ద్వారా కబ్జాలు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్? భూములు కాకుండా వివిధ రకాల ప్రభుత్వ భూములు 16 లక్షల ఎకరాలు పైనే ఉన్నాయి. ఈ లెక్కలపైన కూడా స్పష్టత లేదు.

**కొన్ని చోట్ల ప్రభుత్వ భూముల కబ్జాలు ఇవీ..!**

రంగారెడ్డి జిల్లా మంచిరేవుల గ్రామ పరిధిలో సుమారు 60 ఎకరాల ప్రభుత్వ భూమిని నకిలీ పత్రాలు సృష్టించి, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారు. ఈ భూమిని ప్లాట్లుగా మార్చి అమ్మకాలు కూడా చేపట్టారు. నకిలీ పత్రాలను గుర్తించిన ప్రభుత్వం.. ఈ భూములను స్వాధీనం చేసుకోడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను ఇటీవల కూల్చివేసింది. ఈ భూమి విలువ వందల కోట్ల రూపాయల్లో ఉంటుందని అంచనా.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శాతమ్రాయి గ్రామంలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్టుకు చెందిన 11 ఎకరాల భూములను స్థానిక రియల్టర్ కంపెనీ (అనీష్ కన్స్ట్రక్షన్స్), రాజకీయ నాయకుడు కలిసి కబ్జా చేసి, అసఫ్ జాహీ వారసుల నుంచి కొనుగోలు చేసినట్టు తప్పుడు డాక్యుమెంట్లు చూపించారు. ఇటీవల ప్రభుత్వం స్థానికుల ఫిర్యాదులతో అక్కడ తాత్కాలిక నిర్మాణాలను తొలగించి.. తిరిగి స్వాధీనం చేసుకున్నది. రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలో 6 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురైంది. చివరికి స్థానికులు కోర్టుకు వెళ్లడంతో.. రక్షించాలని రెవెన్యూ అధికారులను కోర్టు ఆదేశించింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ పరిధిలోని ప్రభుత్వ భూములను,




ముఖ్యంగా దక్కన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (దిల్?)కు చెందిన భూములను ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడ ఫామ్హౌస్లు, వెంచర్లు కూడా వేయడానికి ప్రయత్నించారు. ఈ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఈ ల్యాండ్స్? చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించి, హద్దులను స్పష్టంగా గుర్తించేందుకు చర్యలు చేపట్టింది. మేడ్చల్ జిల్లాలోని ప్రసిద్ధ కీసరగుట్ట శివాలయం, శామీర్పేటలోని నరసింహస్వామి ఆలయానికి చెందిన వందల ఎకరాల దేవాదాయ భూములు కబ్జా అయ్యాయి. ఈ భూములను నకిలీ రిజిస్ట్రేషన్లు, నకిలీ పట్టాలతో ప్రైవేట్ వ్యక్తులు తమ పేరు మీద మార్చుకున్నారు. దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ సంయుక్తంగా ఈ భూములపై సర్వే నిర్వహిస్తున్నాయి. నకిలీ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి.. భూములను ఆలయాలకు అప్పగించేందుకు చర్యలు చేపట్టాయి.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

**సూర్యాపేట, సెప్టెంబర్ 15,(అఖండ బూమి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్దిదారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి తో కలిసి నిర్మాణ పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి భూమిపూజ చేశారు. సూర్యాపేట మండలంలోని కాసరబాద గ్రామంలో 1) నిమ్మనగోటి సోమమ్మ, 2) నిమ్మనగోటి వెంకన్న , 3) ఆలకుంట్ల సొంతోష, 4) పంతం విజయ్, 5) దేవరకొండ మారయ్య గార్ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కురెళ్ళి శరభాచారి, సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్



**సూర్యాపేట, సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టరెట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు తో కలసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్న శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అధికారి తమ శాఖ సిబ్బందితో రేపు, ఎల్లుండి స్టాఫ్ మీటింగ్ పెట్టాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి ఫీల్డ్ మీటింగ్ లేదా వెబ్ ఎక్స్ మీటింగ్ పెట్టి సిబ్బందికి సూచనలు జారీ చేయాలని, ఎలాంటి పెండింగ్ పనులు లేకుండ పూర్తి చేయాలని అన్నారు. కాగా ఈ సోమవారం భూములకు సంబంధించి 10 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు 9 ,వైద్య ఆరోగ్య శాఖ కి 2, డి పి ఓ కి 2, ఇతర అధికారులకు 18 ఫిర్యాదులు ,మొత్తం 41 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు, డిపి ఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సీ ఓ పద్మ, డి ఈ ఓ అశోక్, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, , సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్ నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్టీడెంట్లు,అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుయ్యారు. జారీ చేసిన వారు, జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేట

# వాట్సప్లో పరిచయం.. రూ.4.39 కోట్లు మాయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** స్టాక్ మార్కెట్లో పెట్టుబడుల సూచనలు ఇస్తామంటూ సైబర్ నేరగాళ్లు హైదరాబాద్కు చెందిన ముగ్గురి నుంచి వేర్వేరుగా రూ.4.39 కోట్లు కొట్టేశారు. వాట్సప్లో పరిచయమైన కేటుగాళ్లు.. తాము చెప్పినట్లుగా యాప్, వెబ్సైట్లో పెట్టుబడులు పెట్టాలంటూ నమ్మించి ఈ మొత్తం కొట్టేశారు.

# యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ లను అభినందించిన ప్రభుత్వ విప్



**ఆలేరు సెప్టెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్లుగా నూతనంగా ఎన్నికైన సొంటెం హరీష్, కొరుటూరు సతీష్ లకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి, ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత చేరువ అయ్యేలా చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆరే ప్రశాంత్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి సురేష్ గౌడ్, కర్రె అజయ్, పర్రె రమేష్, ఆలేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్, ఉపాధ్యక్షులు అందే అఖిల్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు గంధమల్ల నవీన్, యువజన కాంగ్రెస్ నాయకులు చిలుకూరు సురేష్, చెరుకూరి పరమేష్, చీర బోయిన బాలకృష్ణ, కలకుంట్ల కరుణాకర్, గండికోట సంతోష్, ఉదయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.....

# బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి...

టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి..

బాల్య వివాహాల రహిత ప్రపంచాన్ని రూపుదిద్దుదాం

బాల్య వివాహాలు నిర్వహించ వద్దని ప్రతిజ్ఞ చేసిన పాస్టర్లు..

టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని టీపీసీసీ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సుంకరి గిరిజతో బాల్య వివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా.. 39 దేశాల్లో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చేపట్టడం హర్షణీయం అన్నారు. జిల్లాలో అత్యధికంగా బాల్యవివాహాలు నమోదు అవుతున్నాయని, నిర్మూలించేందుకు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలను రూపుమాపేందుకు చర్చి పాస్టర్లు, పురోహితులు, ఖాజీలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,తాజా మాజీ పట్టణ కౌన్సిలర్లు,యూత్ సభ్యులు సంస్థ ప్రతినిధులు జ్యోతి, మమత, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# స్వతహాగా యంత్రాన్ని నడిపి, కెనాల్ పనులను పునః ప్రారంబించిన ప్రభుత్వ విప్ బీర్ల....







**ఆలేరు సెప్టెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కందిగడ్డ తండ గ్రామంలో కొన్ని ఏళ్లుగా భూ సమస్యతో నిలిచిన పోయిన కెనాల్ పనులను సోమవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూ సమస్యను పరిష్కారం చేసి, కెనాల్ పనులను స్వతహాగా జెసిపి నడిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కెనాల్ పనులు పూర్తి అయితే అశ్వరవుపేట రిజర్వాయర్ నుండి వచ్చే నీరు వల్ల మందనపల్లి, సాయి గూడెం, కంది గడ్డ తండ, టంగుటూరు, శారాజిపేట, కొల్లూరు, గ్రామాల చెరువులు నిండుతాయని చెప్పారు. సాయి గూడెం గ్రామ శివారులోని బిక్కేరు వాగులో గల చెక్ డ్యాం వద్ద నీరు కలిసిపోతుందని అన్నారు. ఈ నీటితో దాదాపు వేల హెక్టార్ల భూములకు సాగునీరు అందుతుందని తెలిపారు. అశ్వరావుపేట, నవాబ్ పేట రిజర్వాయర్ల నుండి వచ్చే సాగునీటి కాలువలు ఆలేరు నియోజకవర్గంలో ఆగిపోయిన కాల్వను ఇప్పటికే ప్రారంభించారని వివరించారు. మందనపల్లి చేరువు నిండితే చుట్టూ ఉన్న గ్రామాల రైతుల పంట పొలాలకూ సాగు నిరంధుతుందని తెలిపారు. ఈ మేరకు కెనాల్ పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు సాగునీరు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో ఇప్పటికే అనేక చర్యలు తీసుకుని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, మండల అధ్యక్షురాలు గ్యాదపాక దీప, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఉట్కూరి సురేష్ గౌడ్, మండల అధ్యక్షులు బండపల్లి మహేష్, కడకంచి రాజు అలియాస్ సిద్ధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559